RNI No :TGTEL/26/A3993

గాయత్రి తెలంగాణ న్యూస్



ప్రచురణ : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా - తెలంగాణ మంగళవారం 17-11-2026 సంపుటి : 1 సంచిక 173 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 8 వెల రు : 2/-

ఆధునిక యుద్ధంలో ఎవరూ సురక్షితం కాదు



సీడీఎస్ రాజా సుబ్రమణి

2లో

అందుకే హనీట్రాప్‌లు వాడేది: ఎయిర్ చీఫ్ మార్షల్



2లో

బిల్కిస్ బానో కేసు:

దోషులకు బెయిల్.. జీవిత ఖైదు నిలిపివేత



2లో

కౌశిక్‌రెడ్డి పిటిషన్ కొట్టివేసిన హైకోర్టు



2లో

హైకోర్టులో

ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డికి చుక్కెదురు

- వీణవంక కేసులో హైకోర్టును ఆశ్రయించిన ఎమ్మెల్యే.
- కరీంనగర్ సీపీని దూషించారనే ఆరోపణలపై కేసు.
- వాయిస్ శాంపిల్ ఇవ్వాలని పోలీసుల నోటీసులు.
- పోలీసుల చర్యను సవాల్ చేసిన కౌశిక్‌రెడ్డి.

తనఖా పెట్టిన ఇళ్ల పట్టాలు వెనక్కి.. తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం



హైదరాబాద్: ఉమ్మడి రాష్ట్రంలో గృహ నిర్మాణ పథకాల లబ్ధిదారులు తనఖా పెట్టిన పట్టాలు, పొజిషన్ సర్టిఫికెట్లు వెనక్కి ఇవ్వాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 7 లక్షల మందికి ప్రయోజనం కలుగుతుందని గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడకముందు గృహ నిర్మాణ పథకంలో ప్రభుత్వ సబ్సిడీ, లబ్ధిదారుల వాటా, బ్యాంకు రుణం ద్వారా నిధులు సమకూర్చేవారు. రుణాల కోసం లబ్ధిదారులు ఇళ్ల పట్టాలను తనఖా పెట్టేవారు. రుణ వాయిదాలన్నీ చెల్లించిన తర్వాత పట్టాలు తిరిగి ఇవ్వాల్సి ఉంటుంది. వివిధ కారణాలతో లక్షలాది మంది లబ్ధిదారుల పట్టాలు, పొజిషన్ సర్టిఫికెట్లు తహసీల్దారు కార్యాలయాల్లోనే ఉన్నాయి. ఇటీవల 22ఏ వివాదానికి సంబంధించిన సమీక్ష జరిగినప్పుడు.. తహసీల్దారు కార్యాలయాల్లో ఉన్న పట్టాల విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చింది. ఈ నేపథ్యంలో పట్టాలు, పొజిషన్ సర్టిఫికెట్లను వెంటనే లబ్ధిదారులకు తిరిగి ఇచ్చేయాలని కలెక్టర్లను మంత్రి పొంగులేటి ఆదేశించారు.



ఐసీసీ చైర్మన్‌గా జై షా ఏకగ్రీవ ఎన్నిక..

- రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికైన జై షా.
- జై షాకు నారా లోకేశ్ శుభాకాంక్షలు.
- ఆయనపై నమ్మకానికి ఏకగ్రీవ ఎన్నికే నిదర్శనం.
- పునర్నియామకం భారత్‌కు గర్వకారణం.

2లో

మంత్రి లోకేశ్ అభినందనలు

విశాఖలో కి'లేడీ'.. ఘరానా చోరీ



- మహిళకు ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయమైన కిలేడీ.
- అనారోగ్యమంటూ ఇంట్లోనే రోజుల తరబడి మకాం.
- బీరువాలోని బంగారు ఆభరణాలు చోరీ.
- 11.3 గ్రాముల డైమండ్ నెక్లెస్ సహా నగలు మాయం.
- పోలీసులకు ఫిర్యాదు.. కేసు నమోదు చేసి దర్యాప్తు.

బంగాళాఖాతంలో తీవ్ర వాయుగుండం..



- సాయంత్రానికి తుపానుగా బలపడే అవకాశం.
- 19, 20 తేదీల్లో కోస్తాంధ్రకు వర్ష సూచన.
- ఏడు జిల్లాలపై తుపాను ప్రభావం ఉండే అవకాశం.
- 23.87 లక్షల హెక్టార్ల పంటలపై ప్రత్యేక దృష్టి.
- తీరప్రాంత 10 జిల్లాల్లో 9.51 లక్షల హెక్టార్ల పంటల రక్షణ.
- 30,635 బోట్లు సురక్షితంగా తీరానికి చేరిక.
- కోతకు సిద్ధమైన పంటలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలి.

అమరావతి: బంగాళాఖాతంలో కొనసాగుతున్న తీవ్ర వాయుగుండంపై సచివాలయంలో సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. సాయంత్రానికి తుపానుగా బలపడే సూచనలున్నాయని అధికారులు ఆయనకు వివరించారు. ఈ నెల 19, 20 తేదీల్లో కోస్తాంధ్ర తీరంలో వర్ష సూచనలు ఉన్నట్లు తెలిపారు. పరిస్థితిని అంచనా వేస్తూ.. ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సీఎం సూచించారు. కేంద్ర బృందం సిఫారసులను అమలు చేయాలని ఆదేశించారు. అర్నబ్ తరహాలోనే ఈ తుపాను ప్రభావం చూపే అవకాశం ఉందని, కోనసీమ, కాకినాడ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు సహా వివిధ జిల్లాల్లో ప్రభావం ఉంటుందని అధికారులు ఆయనకు వివరించారు.
తుపాను దృష్ట్యా రైతులు, జాలర్లు అప్రమత్తంగా ఉండాలని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. తుపాను ప్రభావంతో పంటలకు నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 23.87 లక్షల హెక్టార్ల పంటలపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు.

2లో

పోలీస్ బ్యాండ్ క్రమశిక్షణకు ప్రతీక

- హకీంపేట్‌లో 27వ అఖిల భారత పోలీస్ బ్యాండ్ పోటీలు ప్రారంభం.
- పోటీల్లో పాల్గొన్న 21 పోలీస్ బ్యాండ్ బృందాలు.



2లో

ఉత్తమ్ వ్యాఖ్యలపై కేటీఆర్ వ్యంగ్యాస్త్రాలు



2లో

సంపాదకీయం

'ప్రపంచాన్ని ఎలా లోపలికి తీసుకుంటానో అలాగే ప్రెజెంట్ చేయాలని..."

నా యూనివర్సిటీ చదువులోను, నేను తీసుకున్న జర్నలిజం శిక్షణ లోను ఎక్కువగా తారసపడేది నాన్ ఫిక్షన్ రచనలే. నాన్ ఫిక్షన్ జీవితాన్ని ట్యుఫ్ం (ఘటనల) సమాహారంగా చూస్తుంది. అకడమిక్, జర్నలిస్టిక్ రైటింగ్‌లో...

నా యూనివర్సిటీ చదువులోను, నేను తీసుకున్న జర్నలిజం శిక్షణ లోను ఎక్కువగా తారసపడేది నాన్ ఫిక్షన్ రచనలే. నాన్ ఫిక్షన్ జీవితాన్ని ట్యుఫ్ం (ఘటనల) సమాహారంగా చూస్తుంది. అకడమిక్, జర్నలిస్టిక్ రైటింగ్‌లో బైనరీ పాలిటిక్స్ కూడా ఎక్కువ. అంటే మంచీ చెడూ అనే రెండు ధ్రువాలే తప్ప మధ్యలో ఏమీ ఉండవన్నట్టు రాస్తారు. కానీ జీవితం అనేది మంచీచెడులకు మధ్యే ఎక్కువ నడుస్తుంది, ట్యుఫ్ం కు వెనకాలే ఎక్కువ జరుగుతుంది. అందుకే నాన్ ఫిక్షన్‌లో జీవితపు ఎన్నో వైరుధ్యాలను పట్టుకోలేం అనిపిస్తుంది. అందుకే కథా రచన నాకు ముఖ్యం.

నా మొదటి కథ 'చెదిరిన ఆదర్శం' 2013లో రాసాను. అప్పట్లోనే నేను ఖమ్మ జిల్లాలో చిన్న పల్లెటూరి నుంచి యూనివర్సిటీలో చదువుకోవటానికి వచ్చాను. యూనివర్సిటీలో నాకు ఎదురైన ఆదర్శవాదానికీ, నా ఇంట్లో వాస్తవాలకూ మధ్య తేడా గురించి ఆ కథలో రాశాను..

ఇప్పటిదాకా నాకు జరిగినవో, నా చుట్టూ జరిగినవో-- అవే రాసాను. తెలిసిన మనుషులు, చూసిన విషయాలే నా కథల్లోకి వచ్చాయి. నా 'సిలకం డబ్బా' కథల పుస్తకంలో కథలన్నీ అలాంటివే. కానీ జరిగింది జరిగినట్టే రాయటం ఎప్పుడూ వీలవదు. కొంత కల్పించి రాయక తప్పదు. చిత్రమైన విషయం ఏమిటంటే-- నా కథలు చదివినవాళ్ళు కొంతమంది నేను కల్పించి రాసినవాటిని నిజంగా జరిగిన విషయాలనుకున్నారు, నిజంగా జరిగినవి రాస్తే అవి కల్పించి రాసాననుకున్నారు.

నేను 90ల్లో పల్లెటూరిలో పుట్టి పెరిగాను. నా ముందు తరం కాస్త నెమ్మదైన జీవితాన్ని గడిపింది. మనుషుల మధ్య దగ్గరతనం ఎక్కువ ఉండేది. అలాంటి ప్రపంచం ఆఖరి దశలో నా బాల్యం గడిచింది. నేను పెరిగి పెద్దయ్యేసరికి చుట్టూ టెక్నలాజికల్ బూమ్. మా తరం ఈ రెండు ప్రపంచాల మధ్య చిక్కుకున్న తరం అనిపిస్తుంది. మేం ఎంతగా ఈ కొత్త కాలానికి అడాప్ట్ అయినా ఎప్పుడోకప్పుడు సహజమైన జీవితం నుంచి ఎంత దూరం వచ్చేసామన్నది స్ఫురిస్తుంది. ఆ స్ఫురణ మా పరుగును ఆపేది కావచ్చు, లేదా రాజీపడి మరింత మెకానికల్‌గా ఐపోయేట్టూ చేయవచ్చు. ఈ పరిస్థితికి బాహ్య పర్యవసానాల గురించి చాలామంది రాసారు. గ్లోబలైజేషన్ వల్ల వృత్తులు పోవటం, ఊరికి దూరమై పట్టణాలకు వలస రావటం గురించి చాలా కథలే వచ్చాయి. కానీ ఈ పరిస్థితి అంతరంగంలో కలగజేసే సంఘర్షణ గురించి ఎక్కువమంది రాయలేదు.

రాయటంలో రెండు రకాల పద్ధతులు ఉంటాయి అనుకుంటాను. కథకు మొదలేమిటీ ముగింపేమిటీ అన్నది అంతా ఒక అవగాహనకు వచ్చాక రాయటం మొదలుపెట్టడం ఒక పద్ధతి. నేను మొదట్లో చాలా కథలను ఇలాగే రాసాను. ఇలాగాక, ఏదో ఒక అస్పష్టమైన ఆలోచనతోనో ప్రేరణతోనో రాయటం మొదలుపెట్టి, రాస్తూన్న క్రమంలోనే దానికి ఒక స్పష్టమైన రూపాన్ని ఇవ్వటం ఇంకో పద్ధతి. ఈ పద్ధతిలో మన కథని మనం రాస్తూనే కనుగొంటాం. నా కథల పుస్తకంలోని కథల్లో అన్నిటికన్నా చివర రాసిన 'సమాధి తోట' ఇలా రాసిన కథే. ఆ కథను మా ఇంట్లో పెంపుడు పిల్లి గురించి రాద్దాం అని మొదలుపెట్టాను. కానీ ఆ కథ చివరకు నా కుటుంబంలో దగ్గరివాళ్ల మరణాల గురించి తలపోసుకునే కథగా మారింది. ఈ కథ మొత్తం రాయటానికి ఒక వారం రోజులు పట్టింది. ఆ వారంలో ప్రతి రోజూ రాయటానికి కూర్చోగానే అనుకోని విషయాలు వచ్చి కథలోకి చేరేవి. దాంతో రైటింగ్ ప్రాసెస్ కూడా చాలా ఎక్సయిటింగ్‌గా అనిపించింది. ఇదే నా స్వభావానికి నప్పే పద్ధతేమో అనిపించింది. ఈ పద్ధతిని మరింత ఎక్స్‌ప్లోర్ చేస్తూ కథలు రాయాలని ఉంది.

నేను పొలిటికల్లీ కాన్షియస్ వ్యక్తినే. నాకు రాజకీయ, సామాజిక సిద్ధాంతాల మీద అవగాహన ఉంది. వాటి అవగాహనతో సమాజాన్ని ఎలా అర్థం చేసుకోవచ్చో తెలుసు. కానీ ఐడియాలజీస్ ఎప్పుడూ వ్యక్తులను ప్రత్యేకంగా చూడవు. ఆ వ్యక్తుల మధ్య పోలికలను (జూఫ్వతీఅం) పట్టుకోవడానికి ప్రయత్నిస్తాయి. వారిని కేటగరైజ్ చేయటానికి, ఆర్గనైజ్ చేయటానికి ప్రయత్నిస్తాయి. నేను సిద్ధాంతాల లెన్స్‌తో మనుషుల్ని చూడటం మొదలుపెడితే వాళ్ళలో చాలామందిని ఒక్కటిగా చేసే కామన్ థీమ్స్ మాత్రమే కనిపిస్తాయి. వాళ్ళని ఎవరికి వారుగా విడదీసే ప్రత్యేకతలు, వైరుధ్యాలు కనిపించవకపోవచ్చు. కానీ ఈ ప్రత్యేకతలను, వైరుధ్యాలను పట్టుకోగలిగినప్పుడే మనం జీవితాన్ని ఇంకా దగ్గరగా, స్పష్టంగా చూపించగలం. అందుకే నేను రాజకీయ, సామాజిక చైతన్యం ఉన్న వ్యక్తినే అయినప్పటికీ, రాసినప్పుడు పాత్రల్నీ, సంఘటనల్నీ ఆ అవగాహనకు అతీతంగా చూడటానికి ప్రయత్నిస్తాను. ప్రపంచాన్ని ఎలా లోపలికి తీసుకుంటానో అలాగే ప్రెజెంట్ చేయాలని అనుకుంటాను. ఆ విషయంలో రాజీపడను.

ఎప్పటి నుంచో నా లోపల ఒక నవల నలుగుతూ ఉంది. యూనివర్సిటీ కేంపస్ నేపథ్యంలో, నా అంతరంగ అనుభవం పునాదిగా ఆ కథ జరుగుతుంది. ఇప్పటిదాకా రాసిన కథలన్నీ జరిగిన విషయాలకు చాలా దగ్గరగా రాసాను. ఇప్పుడు ఈ నవలలో ఇమేజినేషన్ ఎక్కువ వాడి రాయాలని ఉంది. అలాగే నేను ఇప్పటిదాకా రాసినవన్నీ దాదాపు ఫస్ట్ పెర్సన్‌లో రాసినవే. అలా 'నేను' అని కథ చెప్తున్న పాత్ర మీద నా సెన్సిబిలిటీస్ తెచ్చి మోపుతున్నానేమో అనిపిస్తుంది. అలా కాకుండా రాయబోయే నవలని పూర్తిగా థర్డ్ పర్సన్‌లో రాయాలని ఉంది.

నా సెన్సిబిలిటీకి దగ్గరగా రాసినవాళ్ళ రచనలను నేను మళ్ళీ మళ్ళీ చదువుకుంటాను. అవి కాల గమనంలో నిలకడగా నిలబడి ఏదో ఒక కోణంలో కొత్తగా కనిపిస్తూ, మనకి కొత్తది ఏదో నేర్పిస్తూ ఉంటాయి. అలాంటివి నేను రాయగలనో లేదో తెలీదు కానీ కొన్ని ఏళ్ళ తర్వాత నేను రాసినవి కనీసం నాకు నేను ఇష్టంగా చదువుకోగలిగేలా ఉండాలి.

తెలుగు సాహిత్యంలో పుస్తక సమీక్షలు ఎక్కువ పొగడ్తలకో తెగడ్తలకో పరిమితమై ఉంటాయి. చాలా కొద్దిమంది మాత్రమే మన రచనలోను, శైలిలోనూ మనకే అస్పష్టంగా ఉన్న విషయాలను ఎత్తి చూపిస్తూ, కొత్త కోణాలను విశదపరుస్తూ సమీక్షలు రాయగలరు. అలాంటి సమీక్షలు కొత్తగా రాసేవాళ్ళకి ఉపయోగపడతాయి.

ఎక్కడున్నా మిమ్మల్ని పట్టుకుంటాం: ఆ యూఎస్ కమాండర్లకు ఇరాన్ హెచ్చరిక



ఇంటర్నెట్ డెస్క్: ఇరాన్ పై అమెరికా-ఇజ్రాయెల్ దాడి చేసిన తొలిరోజే మినాబ్‌లోని ఓ పాఠశాలను టార్గెట్ చేయడంతో 160 మందికి పైగా చిన్నారులు, 14మంది టీచర్లు ప్రాణాలు కోల్పోయారు. అమెరికా తప్పిదంతోనే ఆ దాడి జరిగినట్లు గతంలో పలుమార్లు వార్తలు వచ్చాయి. దీనిపై తాజాగా దక్షిణాఫ్రికాలోని ఇరాన్ రాయబార కార్యాలయం స్పందిస్తూ.. కీలక వ్యాఖ్యలు చేసింది. మినాబ్ పాఠశాలపై దాడి చేయాలని ఆదేశాలిచ్చిన అమెరికా యుద్ధనౌక ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జేఫ్రీ యూ యార్క్, కమాండింగ్ ఆఫీసర్ లీ ఆర్ టేట్ ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేసింది. క్షిపణులు ప్రయోగించి.. చిన్నారుల మరణానికి కారణమైన వీరిని ఎక్కడున్నా తప్పకుండా పట్టుకుంటామని హెచ్చరించింది. "అమాయకులైన విద్యార్థుల ప్రాణాలు ఎలా తీయగలిగారు..? వారికి పిల్లలు లేరా?" అని రాయబార కార్యాలయం ప్రశ్నించింది.తమ అధికారులపై దాడి చేస్తే.. పరిస్థితులు మరింత తీవ్రంగా మారుతాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ టెహ్రాన్‌ను హెచ్చరించిన మరుసటి రోజే ఇరాన్ నుంచి ఈ బెదిరింపు రావడం గమనార్హం. ఈ ఏడాది ఫిబ్రవరి 28న ఇరాన్‌లోని ఐఆర్‌జీసీ స్థావరాలపై దాడులు చేస్తుండగా మినాబ్‌లోని ఓ పాఠశాలను అమెరికాకు చెందిన తొమహాక్ క్షిపణి తాకిన సంగతి తెలిసిందే. ఈ పాఠశాల ప్రాంగణంలోనే ఐఆర్‌జీసీ స్థావరం ఉందని అమెరికా వాదిస్తోంది. అయితే, నిఘా వర్గాల తప్పుడు సమాచారంతోనే అగ్రరాజ్యం ఈ దాడి చేసినట్లు కథనాలు వెలువడ్డాయి.

బంగాళాఖాతంలో తీవ్ర వాయుగుండం..

మొదటిపేజీ తరువాయి

తీరప్రాంత 10 జిల్లాల్లో 9.51లక్షల హెక్టార్ల పంటల రక్షణకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. " 16 జిల్లాల్లోని 2.69 లక్షల హెక్టార్ల ఉద్యాన పంటలపై పర్యవేక్షణ ఉంటుంది. కోతకు సిద్ధమైన పంటలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలి. ఇప్పటికే 30,635 బోట్లు సురక్షితంగా తీరం చేరాయి. ఉద్యాన పంటలకు నష్టం జరిగితే వారంలో పూర్తి వివరాలు ఇవ్వాలి" అని అచ్చెన్నాయుడు తెలిపారు.

ఐసీసీ చైర్మన్‌గా జై షా ఏకగ్రీవ ఎన్నిక..

మొదటిపేజీ తరువాయి

అమరావతి: అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) చైర్మన్‌గా జై షా రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నిక కావడంపై ఏపీ మంత్రి నారా లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతూ ఎక్స్‌లో పోస్టు చేశారు. జై షా సంపాదించుకున్న నమ్మకానికి ఏకగ్రీవ నిర్ణయమే నిదర్శనమన్నారు. ఆయన పునర్నియామకం భారత్‌కు గర్వకారణమని కొనియాడారు. క్రికెట్‌ను మరింత ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. ఇండోనేసియాలోని బాలి వేదికగా జరిగిన ఐసీసీ బోర్డు సమావేశంలో.. డైరెక్టర్లు జై షాను ఏకగ్రీవంగా ఎన్నుకున్న సంగతి తెలిసిందే.

పోలీస్ బ్యాండ్ క్రమశిక్షణకు ప్రతీక: డీజీపీ

మొదటిపేజీ తరువాయి

సికింద్రాబాద్: పోలీస్, మార్షల్ బ్యాండ్ సంప్రదాయానికి దేశంలో శతాబ్దాల చరిత్ర ఉందని డీజీపీ సీవీ ఆనంద్ అన్నారు. పోలీస్ బ్యాండ్ అనేది బలగాల క్రమశిక్షణ, ఐక్యత, ఆత్మగౌరవానికి ప్రతీక అని చెప్పారు. సికింద్రాబాద్ హకీంపేట్‌లోని సీఆర్పీఎఫ్ గ్రూప్ సెంటర్‌లో 27వ అఖిల భారత పోలీసు బ్యాండ్ పోటీలను ఆయన ప్రారంభించారు. 21 పోలీస్ బ్యాండ్ బృందాలు ఈ పోటీల్లో పాల్గొన్నాయి. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ.. పోలీస్ శాఖల్లో మహిళల భాగస్వామ్యం పెరుగుతుండటం శుభపరిణామమని చెప్పారు. సీఆర్పీఎఫ్, పోలీసుల మధ్య ఎన్నో ఏళ్లుగా మంచి అనుబంధం ఉందన్నారు. దేశ భద్రత, శాంతి భద్రతల పరిరక్షణలో సమన్వయం, పరస్పర సహకారం ఎంతో కీలకమని తెలిపారు.

ఇటీవల కాలంలో నేను విన్న అత్యుత్తమ జోక్ ఇదే: కేటీఆర్

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: నగరంలో తాగునీటి సమస్యపై మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. ఈ మేరకు 'ఎక్స్'లో ఆయన పోస్ట్ చేశారు. హైదరాబాద్‌లో తాగునీటి సమస్య లేదని మంత్రి ఉత్తమ్ పేర్కొనడంపై కేటీఆర్ వ్యంగ్యంగా స్పందించారు. "ఇటీవల కాలంలో నేను విన్న అత్యుత్తమ జోక్ ఇది. కాంగ్రెస్ జోకర్లను ఎన్నుకుంటే.. సర్కస్ చూడాల్సిందే" అని ఆయన పేర్కొన్నారు.

హైకోర్టులో ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డికి చుక్కెదురు

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి (ఘుఎఱ ఖుఐబంష్ఠఅఎ =వఎఎఎ)కి తెలంగాణ హైకోర్టులో చుక్కెదురైంది. వీణవంకలో నమోదైన కేసులో ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను ఉన్నత న్యాయస్థానం కొట్టివేసింది. కరీంనగర్ సీపీని దూషించారనే ఫిర్యాదుతో వీణవంక పీఎస్‌లో కౌశిక్‌రెడ్డిపై కేసు నమోదైంది. ఈ కేసులో వాయిస్ శాంపిల్ ఇవ్వాలని ఆయనకు పోలీసులు నోటీసులు జారీ చేశారు. దీనిపై కౌశిక్‌రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. దర్యాప్తులో భాగంగా పోలీసులు వాయిస్ శాంపిల్స్ సేకరిస్తారని ప్రభుత్వం తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఇరువైపులా వాదనల అనంతరం కౌశిక్‌రెడ్డి పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది.

అక్రమంగా అండాల సేకరణ కేసు.. నేటితో ముగియనున్న నిందితుల కస్టడీ



హైదరాబాద్: అక్రమంగా అండాల సేకరణ కేసులో పోలీసుల విచారణ కొనసాగుతోంది. 5 రోజుల పాటు 8 మంది నిందితులను కస్టడీలోకి తీసుకుని పోలీసులు ప్రశ్నించారు. నేటితో నిందితుల కస్టడీ ముగియనుంది. మధ్యాహ్నం సికింద్రాబాద్ కోర్టులో వారిని హాజరుపర్చనున్నారు. ఐదు ఫెర్టిలిటీ సెంటర్లపై అధికారుల ఫిర్యాదుతో జూబ్లీహిల్స్, ఫిలింనగర్, మియాపూర్, మహంకాళి, మలక్‌పేట పీఎస్‌లో కేసులు నమోదయ్యాయి. విచారణలో వెలుగులోకి వచ్చిన అంశాలపై తదుపరి దర్యాప్తు కొనసాగనుంది.

1,300కుపైగా డ్రోన్లు.. రష్యాపై ఉక్రెయిన్ అతిపెద్ద వైమానిక దాడి!

ఇంటర్నెట్ డెస్క్: రష్యాపై ఉక్రెయిన్ భారీస్థాయిలో విరుచుకుపడింది. ఏకంగా 1,300కుపైగా డ్రోన్లను ప్రయోగించింది. 2022లో ఇరుదేశాల మధ్య యుద్ధం మొదలు కీవ్ జరిపిన అతిపెద్ద వైమానిక దాడి ఇదే కావడం గమనార్హం! అయితే, ప్రత్యర్థి (ఖఎతీఖఅఅవ) ప్రయోగించిన డ్రోన్లలో చాలావాటిని తమ గగనతల రక్షణ వ్యవస్థలు అడ్డుకున్నాయని రష్యా రక్షణశాఖ తెలిపింది. యుద్ధం ముగింపు విషయంలో అమెరికా మధ్యవర్తిత్వంలో ఇటీవల రెండు దేశాల మధ్య శాంతి చర్చలు విఫలమైన రోజుల వ్యవధిలోనే ఈ దాడులు జరిగాయి.

వైమానిక దాడుల్లో భాగంగా రష్యాను క్రిమియాతో అనుసంధానించే, ఐరోపాలోనే అత్యంత పొడవైన వంతెననూ ఉక్రెయిన్ లక్ష్యంగా చేసుకుంది. దీంతో వంతెనపై రాకపోకలకు అంతరాయం ఏర్పడిందని క్రిమియా గవర్నర్ వెల్లడించారు. కొన్ని నెలలుగా రష్యాతోపాటు క్రిమియా, నల్ల సముద్రం, అజోవ్ సముద్రంలోని లక్ష్యాలపై ఉక్రెయిన్ తన వైమానిక దాడులను ముమ్మరం చేసింది. రష్యా చమురుశుద్ధి రంగాన్ని దెబ్బతీయడమే లక్ష్యంగా విరుచుకుపడుతోంది. ఆ దేశ చమురు శుద్ధి సామర్థ్యంలో ఇప్పటివరకు 55

ఆధునిక యుద్ధంలో ఎవరూ సురక్షితం కాదు

మొదటిపేజీ తరువాయి

కాలంతోపాటు యుద్ధరంగ స్వరూపం పూర్తిగా మారిపోతోందని.. ఆధునిక సాంకేతిక సవాళ్లను ఎదుర్కొనేందుకు సైన్యం తనను తాను మెరుగుపరుచుకుంటూనే ఉండాలని రక్షణ దళాల అధిపతి జనరల్ ఎన్ఎస్ రాజా సుబ్రమణి పేర్కొన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), ఉపగ్రహ ఆధారిత నిఘా, డ్రోన్‌లు ఆధునిక యుద్ధ స్వరూపాన్ని పూర్తిగా మార్చేస్తున్నాయని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా నానాటికీ విస్తరిస్తున్న ఆధునిక యుద్ధ భూమిలో ఎవరూ సురక్షితంగా ఉండే అవకాశం లేదని హెచ్చరించారు. దేశాల ఆర్థిక పరిస్థితులు, సాంకేతిక ఆధిపత్యంలో పెరుగుతున్న పోటీ, యుద్ధ క్షేత్రాల విస్తరణ వంటివి భవిష్యత్ సంఘర్షణల స్వరూపాన్ని నిర్ధారించే కీలక అంశాలని తెలిపారు. దిల్లీలో జరిగిన ఏఎన్ఐ నేషనల్ సెక్యూరిటీ సమ్మిట్ 3.0లో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. 'ప్రస్తుతం యుద్ధ క్షేత్రం క్రమంగా విస్తరిస్తోంది. గతంలో దేశాలను ఓడించాలంటే సైనికులను మాత్రమే లక్ష్యం చేసుకునేవాళ్లు. కానీ, ప్రస్తుతం ఆ దేశాన్ని అన్ని రకాలుగా బలహీనం చేయడానికి పరిశ్రమలు, నెట్‌వర్క్‌లు, విద్యుత్ కేంద్రాలు, పౌర నివాస ప్రాంతాలపైనా దాడులు చేస్తున్నారు. శత్రువుల దాడులను ఎదుర్కోవాలన్నా బలమైన రక్షణ వ్యవస్థలు కావాలి. అయితే, తక్కువ ధరతో తయారు చేసిన డ్రోన్ల ను ఎదుర్కోవడానికి మిలియన్ డాలర్లు విలువైన క్షిపణిని ఉపయోగిస్తే.. యుద్ధ ఆర్థిక వ్యవస్థ క్రమంగా బలహీనమైపోతుంది. ఇటీవల అమెరికా తన పేట్రియాట్ క్షిపణులను వేగంగా ఖాళీ చేయడాన్ని మనం చూశాం. వాటిని తిరిగి సమకూర్చుకోవడానికి అగ్రరాజ్యానికి అనేక ఏళ్లు పడుతుంది. కాబట్టి అధునాతన పరికరాలతో పాటు.. చవకైన ఆయుధాలను, ఇతర పరికరాలను తయారు చేయడం కూడా ముఖ్యం"

"తమ ఆర్థిక, సైనిక బలాన్ని కాపాడుకోవాలనుకునే దేశాలకు కృత్రిమ మేధ, డేటా, కీలక ఖనిజాలపై నియంత్రణ చాలా అవసరం. వీటికోసం ప్రపంచ దేశాల మధ్య పోటీ పెరుగుతోంది. ప్రస్తుతం సాంకేతిక రంగంలో అగ్రగామిగా ఉన్న అమెరికా-చైనాల మధ్య ఈ పోటీ మరింత స్పష్టంగా కనిపిస్తోంది. అదే సమయంలో ఇతర దేశాలు కూడా ఈ అంతరాన్ని వేగంగా తగ్గించుకోవడానికి ప్రయత్నిస్తున్నాయి. సుదీర్ఘకాలం కొనసాగే సంఘర్షణలను ఎదుర్కొనేందుకు దేశాలు తమ తయారీ సామర్థ్యాలను బలోపేతం చేసుకోవాల్సిన అవసరం కూడా ఉంది" అని సీడీఎస్ పేర్కొన్నారు.

అందుకే హనీట్రాప్‌లు వాడేది: ఎయిర్ చీఫ్ మార్షల్

మొదటిపేజీ తరువాయి

మిలిటరీ, పరిశోధక నెట్‌వర్క్‌లను విదేశీ గూఢచర్యం నుంచి రక్షించుకొనేందుకు ఉన్నత స్థాయి చర్యలు చేపట్టినట్లు భారత వాయుసేన నూతన అధిపతి ఎయిర్ చీఫ్ మార్షల్ అశుతోష్ దీక్షిత్ పేర్కొన్నారు. విదేశీ గూఢచర్య సంస్థలు హనీ ట్రాప్‌లతోపాటు.. ఇతర సైబర్ యుద్ధతంత్రాలను కూడా వాడుతున్నాయన్నారు. మొత్తం ఇంటెలిజెన్స్‌లో వలపు వలలు ఓ చిన్న భాగం మాత్రమే అని అభివర్ణించారు. వాస్తవానికి పబ్లిక్, ప్రైవేట్ రంగంలోని రక్షణ ల్యాబ్‌ల్లోని వ్యక్తులను టార్గెట్ చేసుకోవడానికి దీనిని వాడుతున్నట్లు వెల్లడించారు.

సైనిక కమ్యూనికేషన్ నెట్‌వర్క్‌ను పబ్లిక్ ఇంటర్నెట్‌కు దూరంగా ఉంచడంతో విదేశీ ఇంటెలిజెన్స్ వర్గాలు వ్యక్తులను ట్రాప్ చేస్తున్నాయని ఎయిర్ చీఫ్ మార్షల్ దీక్షిత్ వెల్లడించారు. ప్రైవేట్ రక్షణ సంస్థలు తమ ఉద్యోగులకు శిక్షణ సమయం నుంచే వీటిపై అవగాహన కల్పించాలన్నారు. ఇక నిజమైన ఆత్మనిర్భరత పారిశ్రామికోత్పత్తితో పాటు.. నేరుగా ఆయుధ సన్నద్ధతతో ముడిపడి ఉంటుందన్నారు. ఏదైనా యుద్ధం తలెత్తితే సోర్సుకోడ్‌లు, టెక్నాలజీ, విడిభాగాలు, మందుగుండు కోసం ఇతరులపై ఆధారపడే పరిస్థితి ఉండకూడదన్నారు. భవిష్యత్తులో సైబర్, ఎలక్ట్రోమ్యాగ్నెటిక్ వంటివి యుద్ధక్షేత్రాలుగా మారతాయన్నారు.

బిల్కిస్ బానో కేసు:

దోషులకు బెయిల్.. జీవిత ఖైదు నిలిపివేత

మొదటిపేజీ తరువాయి

మరోవైపు చైనాపై నిశితంగా నిఘా ఉంచినట్లు ఐఏఎఫ్ చీఫ్ వెల్లడించారు. అటు నుంచి వచ్చే ముప్పులను ఎదుర్కోవడానికి ప్రణాళికలు సిద్ధంగా ఉన్నాయన్నారు. వైమానిక సామర్థ్యం పెంచేలా కొత్త ప్రణాళికలు జోడిస్తున్నామన్నారు.

దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన బిల్కిస్ బానో సామూహిక అత్యాచార కేసు లో ఇద్దరు దోషులకు విధించిన జీవితఖైదును సుప్రీంకోర్టు నిలిపివేసింది. వారికి షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. ఈ కేసులో దోషులైన బిపిన్‌చంద్ జోషి, ప్రదీప్ రామన్‌లాల్ 17 ఏళ్లకుపైగా జైల్లో ఉన్నారని.. వారిలో ఒకరు తీవ్రమైన శారీరక వైకల్యంతో బాధపడుతున్నారని కోర్టు ఈ సందర్భంగా పేర్కొంది. వారిని వెంటనే విడుదల చేయాలని సుప్రీం ధర్మాసనం ఆదేశించింది.

ఈ కేసులో తమకు విధించిన యావజ్జీవ కారాగార శిక్షను సమర్థిస్తూ బాంబే హైకోర్టు 2017లో ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ దోషులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తమ శిక్షను నిలిపివేయాలని అభ్యర్థించారు. వారి పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం.. తాజాగా ఇద్దరు దోషులకు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. వారి అరెస్టుకు దారితీసిన పరిస్థితులు, సుదీర్ఘకాలం జైలులో గడిపిన కాలాన్ని పరిగణనలోకి తీసుకొని ఈ తీర్పు వెలువరించింది.

అందుకే హనీట్రాప్‌లు వాడేది: ఎయిర్ చీఫ్ మార్షల్

కాగా.. 2022 ఆగస్టులో గుజరాత్ ప్రభుత్వం సత్ప్రవర్తన కారణం చూపి ఈ కేసులో 11 మంది దోషులను ముందస్తు విడుదల చేసిన సంగతి తెలిసిందే. వారిలో బిపిన్‌చంద్ జోషి, ప్రదీప్ రామన్‌లాల్ కూడా ఉన్నారు. అయితే దోషుల విడుదలపై అప్పట్లో ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదురైంది. ఈ ఉత్తర్వులను పలువురు సుప్రీంకోర్టులో సవాలు చేశారు. దానిపై విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం.. దోషులకు శిక్ష నుంచి ఉపశమనం కల్పించే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి లేదని పేర్కొంటూ.. గుజరాత్ ప్రభుత్వ క్షమాభిక్ష ఉత్తర్వులను 2024 జనవరిలో కొట్టివేసింది. ఆ 11 మంది దోషులను తిరిగి జైల్లో పెట్టాలని ఆదేశించింది. 2002 గుజరాత్ అల్లర్ల సమయంలో బిల్కిస్ బానోపై సామూహిక అత్యాచారం జరగ్గా.. మూడేళ్ల కుమార్తెతో సహా ఆమె కుటుంబంలోని ఏడుగురు హత్యకు గురైన సంగతి తెలిసిందే.

విశాఖలో కి'లేడీ'.. ఘరానా చోరీ

మొదటిపేజీ తరువాయి

విశాఖపట్నం (గురుద్వారా): విశాఖపట్నంలో ఓ మహిళ ఘరానా చోరీకి పాల్పడింది. ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయమై.. ఓ మహిళ ఇంటికి వచ్చి కుచ్చుటోపీ పెట్టింది. నాలుగో పట్టణ పీఎస్ పరిధిలోని అక్కయ్యపాలెంలో ఈ ఘటన చోటుచేసుకుంది. అనారోగ్యంతో ఉన్నానంటూ వచ్చిన కి'లేడీ'.. రోజుల తరబడి ఇంట్లోనే మకాం వేసింది. అనంతరం గుట్టుచప్పుడు కాకుండా బీరువాలోని బంగారు ఆభరణాలు ఎత్తుకెళ్లింది. ఇంట్లో భద్రపరిచిన బంగారు నగలు, వజ్రాభరణాలు చోరీకి గురైనట్లు పోలీసులకు బాధితులు ఫిర్యాదు చేశారు. 11.3 గ్రాముల డైమండ్ నెక్లెస్, ఇతర బంగారు ఆభరణాలు చోరీకి గురైనట్లు పేర్కొన్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ఎలికేశ్వరం-1 క్వారీలో లోడింగ్ పేరుతో భారీ దోపిడీ

- మమ్మల్ని అడిగేవారు ఎవరంటూ యథేచ్ఛగా వసూళ్లు?
- ఒక్కో లారీపై రూ.2 వేల నుంచి రూ.4 వేల వరకు అదనపు భారం?
- అక్రమ వసూళ్లకు పీఓ అండదండలు ఉన్నాయా?
- అనుమతులు కొంత.. తవ్వకాలు ఎంత? లెక్కలు తేల్చేదెవరు?

మహాదేవపూర్, నవంబర్ 16 (గాయత్రి న్యూస్)
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల పరిధిలోని ఎలికేశ్వరం-1 ఇసుక క్వారీలో అక్రమ వసూళ్ల వ్యవహారం తీవ్ర చర్చనీయాంశంగా మారుతోంది. ప్రభుత్వ నిబంధనలు, అధికారిక అనుమతులు, పారదర్శక ఇసుక సరఫరా విధానాలు ఉన్నప్పటికీ క్షేత్రస్థాయిలో మాత్రం పరిస్థితి అందుకు భిన్నంగా ఉందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. లోడింగ్ చార్జీల పేరుతో ఒక్కో లారీపై రూ.2 వేల నుంచి రూ.4 వేల వరకు అదనంగా వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ వ్యవహారంపై ప్రశ్నించే వారు లేకపోవడంతో క్వారీ యాజమాన్యం ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తోందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

లోడింగ్ పేరుతో అదనపు వసూళ్ల పర్వం

ప్రభుత్వ ఆన్‌లైన్ విధానంలో ఇసుక కొనుగోలు చేసి, నిర్ణీత చార్జీలు చెల్లించి క్వారీకి వచ్చే లారీ యజమానులు, డ్రైవర్లకు అదనపు వసూళ్ల రూపంలో మరింత భారం పడుతోందని ఆరోపణలు ఉన్నాయి. అధికారిక చెల్లింపులతో పాటు అదనంగా డబ్బులు చెల్లించాల్సిన పరిస్థితి ఎందుకు వస్తోందని లారీ యజమానులు ప్రశ్నిస్తున్నారు. అదనపు చార్జీలు చెల్లించకపోతే లోడింగ్ విషయంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ప్రభుత్వ అనుమతితో జరిగే ఇసుక వ్యాపారంలో అదనపు వసూళ్లకు ఎవరు అనుమతి ఇచ్చారు? ఈ మొత్తాలకు అధికారిక రసీదులు ఇస్తున్నారా? వసూలవుతున్న సొమ్ము ఎవరికి చేరుతోంది? అన్న ప్రశ్నలకు సమాధానాలు కరువవుతున్నాయి.

పీఓ పర్యవేక్షణ ఎక్కడ? అండదండలు ఉన్నాయా?

క్వారీలో జరుగుతున్న వ్యవహారాలపై పర్యవేక్షణ చేయాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉంది. అయినప్పటికీ అదనపు వసూళ్ల ఆరోపణలు కొనసాగుతుండటంతో పీఓ పాత్రపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. క్షేత్రస్థాయిలో జరుగుతున్న పరిణామాలు అధికారుల దృష్టికి రావడం లేదా? తెలిసినా పట్టించుకోవడం లేదా? లేక తెరవెనుక ఏమైనా సహకారం ఉందా? అనే సందేహాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. అయితే పీఓకు సంబంధించి వస్తున్న ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను అధికారులు వెల్లడించాల్సిన అవసరం ఉంది.

అనుమతులు కొంత.. తవ్వకాలు ఎంత?

ఇక క్వారీలో ఇసుక తవ్వకాల వ్యవహారం మరో కీలక ప్రశ్నగా మారింది. ప్రభుత్వ శాఖలు మంజూరు చేసిన విస్తీర్ణం ఎంత? తవ్వకాలకు అనుమతించిన ఇసుక పరిమాణం ఎంత? ఇప్పటివరకు వెలికితీసిన ఇసుక ఎంత? అనుమతించిన హద్దులు దాటి తవ్వకాలు జరిగాయా? అనే అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది. అనుమతుల మేరకే తవ్వకాలు జరుగుతున్నాయా లేదా అన్నది తెలుసుకోవడానికి సంబంధిత శాఖలు క్షేత్రస్థాయిలో సంయుక్త సర్వే నిర్వహించాలి. అనుమతించిన పరిమాణం, వాస్తవ తవ్వకాలు, స్టాక్ యార్డుకు తరలించిన ఇసుక, ఆన్‌లైన్ రికార్డులను సరిపోల్చితే వాస్తవ పరిస్థితి వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

మైనింగ్ శాఖ మౌనం ఎందుకు?

ఇసుక తవ్వకాలు, రవాణా, లోడింగ్ ప్రక్రియలో



పారదర్శకత ఉండాలని ప్రభుత్వ విధానాలు స్పష్టం చేస్తున్నాయి. అయినప్పటికీ ఎలికేశ్వరం-1 క్వారీలో అదనపు వసూళ్ల ఆరోపణలు వినిపిస్తుండటం అధికారుల పర్యవేక్షణ తీరుపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. గతంలోనూ ఇసుక క్వారీల్లో అదనపు వసూళ్లపై వార్తలు వెలువడిన నేపథ్యంలో ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించాల్సిన అవసరం ఉంది. కేవలం కార్యాలయాల్లో నివేదికలు తెప్పించుకోవడం కాకుండా నేరుగా క్వారీని తనిఖీ చేసి, లారీ యజమానులు, డ్రైవర్ల నుంచి వివరాలు సేకరించాలి.

జిల్లా ఉన్నతాధికారులు స్పందించాలి

ఎలికేశ్వరం-1 క్వారీలో జరుగుతున్నట్లు ఆరోపణలు వస్తున్న అదనపు వసూళ్లపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు, లారీ యజమానులు కోరుతున్నారు. అనుమతించిన పరిమాణం కంటే అధికంగా తవ్వకాలు జరిగాయా అనే అంశంపై సాంకేతిక సర్వే నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ ఆదాయానికి గండి పడకుండా, ఇసుక కొనుగోలుదారులపై అదనపు భారం పడకుండా చూడాల్సిన బాధ్యత సంబంధిత అధికారులదే. క్వారీ యాజమాన్యానికి నిబంధనలు వర్తించవా? అధికారుల పర్యవేక్షణ లేకుండానే వ్యవహారాలు సాగించవచ్చా? అన్న ప్రశ్నలకు జిల్లా యంత్రాంగం సమాధానం చెప్పాల్సిన సమయం ఆసన్నమైంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు మేల్కొంటారా? లేక ఎలికేశ్వరం-1లో ఆరోపణలు ఇలాగే కొనసాగుతాయా? వేచి చూడాలి!

కాళేశ్వరం ఆశ్రమ పాఠశాల వార్డెన్‌పై చర్యలు తీసుకోవాలి

- AISA జిల్లా కార్యదర్శి బంధు సుజాత డిమాండ్

మహాదేవపూర్, నవంబర్ 16 (గాయత్రి న్యూస్)



కాళేశ్వరం ఆశ్రమ పాఠశాలలో నెలకొన్న సమస్యలపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులైన వార్డెన్‌తో పాటు డీటీడీఓపై తగిన చర్యలు తీసుకోవాలని ౘాxౘా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి బంధు సుజాత డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బంధు సుజాత మాట్లాడుతూ.. కాళేశ్వరం ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం భోజనం అందించడం లేదని, విద్యార్థుల పట్ల పాఠశాల సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. అదేవిధంగా విద్యార్థుల విద్యాభివృద్ధికి ఉపయోగపడాల్సిన కంప్యూటర్ ల్యాబ్‌లో పూజా గదిని ఏర్పాటు చేయడం పట్ల ఆమె అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ సమస్యలపై గతంలోనే సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల ఆమె అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థుల సంక్షేమం, విద్యా ప్రమాణాల పరిరక్షణకు అధికారులు తక్షణమే స్పందించాలని కోరారు. పాఠశాలలో జరుగుతున్న పరిణామాలపై ఉన్నతాధికారులతో సమగ్ర విచారణ జరిపించి, బాధ్యులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించకపోతే గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీకి ఫిర్యాదు చేస్తామని బంధు సుజాత హెచ్చరించారు.

జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా పిడుగు బాపు

మహాదేవపూర్, నవంబర్ 16 (గాయత్రి న్యూస్)



జాతీయ బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఉపాధ్యక్షుడిగా పిడుగు బాపు యాదవ్ నియమితులయ్యారు. ఈ మేరకు సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పులి శ్రీనివాస్ గౌడ్, ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు బుట్టి శ్యామ్ యాదవ్ సంయుక్తంగా నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు బొమ్మ రంజిత్, యువజన సంఘం అధ్యక్షుడు ఏకాంబరం చిరంజీవి పాల్గొని పిడుగు బాపు యాదవ్‌కు నియామక పత్రాన్ని అందజేశారు. నూతన బాధ్యతలు చేపట్టిన ఆయనకు పలువురు బీసీ సంఘాల నాయకులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పిడుగు బాపు యాదవ్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి జిల్లా ఉపాధ్యక్షుడిగా అవకాశం కల్పించిన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పులి శ్రీనివాస్ గౌడ్, ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు బుట్టి శ్యామ్ యాదవ్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా తన నియామకానికి సహకరించిన జిల్లా ఇన్‌చార్జి విజయగిరి సమ్మయ్య, జిల్లా అధ్యక్షుడు రవికుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తిని శివశంకర్, అమృత అశోక్, ప్రధాన కార్యదర్శి ఎల్లస్వామికి ధన్యవాదాలు తెలియజేశారు. తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ బీసీల సంక్షేమం, హక్కుల సాధన, విద్యా, ఉద్యోగ అవకాశాల కల్పనతో పాటు సామాజిక న్యాయం కోసం నిరంతరం కృషి చేస్తానని పిడుగు బాపు యాదవ్ తెలిపారు.

అధిక ధరలకు బియ్యాన్ని విక్రయించే వ్యాపారులపై చర్యలు

- జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ

గాయత్రి న్యూస్ ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్





జిల్లాలో ప్రభుత్వం నిర్దేశించిన ధరలకే బియ్యం విక్రయించాలని, అధిక ధరలకు విక్రయించే వ్యాపారులపై చర్యలు తీసుకుంటామని జిల్లా జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె. అభిషేక్ గౌడ హెచ్చరించారు. స్థానిక జాయింట్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం జిల్లాలోని అన్ని రైతుబజారు ఎస్టేట్ అధికారులు, ధరల నియంత్రణ పర్యవేక్షణ కమిటీ సభ్యులు, వర్తకులు, రైతులతో ధరల నియంత్రణపై జేసీ సమీక్షించారు. ఈ సందర్భంగా జేసీ అభిషేక్ గౌడ మాట్లాడుతూ పెరుగుతున్న బియ్యం ధరలను నియంత్రించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుని, బియ్యం ధరలను ప్రభుత్వం నిర్దేశించిందన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన ధరలకే వ్యాపారాలు అమ్మకాలు చేయాలన్నారు. బిపిటి 3291(సోనా), బిపిటి 5204(సాంబ) మరియు కె.ఎన్ .ఎం. బియ్యం రకాలు కేజీ.రూ.66/-లు చొప్పున , హెచ్ఎంటి, ఆర్. ఎన్ .ఆర్. రకాల బియ్యం కేజీ రూ.76/-చొప్పున, జైశ్రీరామ్ రకం బియ్యం కేజీ రూ.82/-లు, ఎంటియు కామన్ రకం బియ్యం కేజీ రూ.47/-లు చొప్పున మాత్రమే అమ్మాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఎమ్మార్పీకంటే అధిక ధరలకు వస్తువులను విక్రయించడం, ప్యాకెట్లపై ముద్రించిన ఎమ్మార్పీ ధరలను ట్యాంపరింగ్ చేయడం వంటి ఉల్లంఘనలకు సంబంధించి ఏలూరు జిల్లాలో ఇప్పటివరకు మొత్తం 64 కేసులు నమోదు చేయడం జరిగిందని, ఇటువంటి ఉల్లంఘనలకు పాల్పడే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. భారత ప్రభుత్వ ఆహార మరియు ప్రజా పంపిణీ శాఖ ఆదేశాల మేరకు, జిల్లాలోని బియ్యం మరియు వరి వ్యాపారులు, హోల్‌సేల్ వ్యాపారులు, రిటైలర్లు, బిగ్ చైన్ రిటైలర్లు, ప్రాసెసర్లు మరియు మిల్లర్లు తమ వద్ద ఉన్న బియ్యం/వరి నిల్వల వివరాలను తప్పనిసరిగా ఖీశీశీస ళాశీఛి ూశీతీఎశ్రీ (ష్ట్రబూం://టశీశీసర్‌శీఛిఎ.ఽటజూఎ.ప్రశీజ.ఱఅ) నందు ప్రతి శుక్రవారం తప్పనిసరిగా తాజా నిల్వల వివరాలను నమోదు చేయాలని జేసీ వర్తకులకు సూచించారు. నమోదు చేసిన నిల్వల వివరాల ఖచ్చితత్వాన్ని సంబంధిత అధికారులు అవసరమైన చోట క్షేత్రస్థాయి తనిఖీల ద్వారా పరిశీలించాలని, పోర్టల్‌లో వివరాలు నమోదు చేయని లేదా తప్పుడు వివరాలు నమోదు చేసిన వారిపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే, బియ్యం వ్యాపారులు తమ వద్ద ఉన్న నిల్వలను నిబంధనలకు అనుగుణంగా ఉంచుకోవాలని, ఎవరైనా బియ్యాన్ని అక్రమంగా నిల్వ ఉంచినట్లు లేదా కృత్రిమ కొరత సృష్టించే ప్రయత్నం చేసినట్లు గుర్తించినట్లయితే సంబంధిత చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జేసీ హెచ్చరించారు. ఏలూరు జిల్లాలో పెరుగుతున్న బియ్యం, నిత్యావసర ధరలు నియంత్రించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అధికారులు నిరంతరం తనిఖీలు నిర్వహిస్తూ, బియ్యం నిల్వలు, ఆన్‌లైన్ స్టాక్ వివరాల నమోదు మరియు విక్రయ ధరలపై ప్రత్యేక దృష్టి సారించాలని . ప్రభుత్వం నిర్దేశించిన ధరలకు మించి బియ్యం విక్రయించకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణ చేపట్టాలని, నిబంధనలు ఉల్లంఘించే వ్యాపారులపై ఎటువంటి ఉపేక్ష లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు జేసీ స్పష్టం చేశారు. .
డిఎస్ఓ బాబు విలియమ్స్, పౌర సరఫరాల సంస్థ అధికారి శివరామమూర్తి, ఉద్యానవన శాఖ డిడి సాజా నాయక్, వ్యవసాయ, మార్కెటింగ్ శాఖలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి రూ.12.84 లక్షల చెక్కు అందజేత



మహాదేవపూర్, నవంబర్ 16 (గాయత్రి న్యూస్)
రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన పాలసీదారుడి కుటుంబానికి శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ బీమా ప్రయోజనాన్ని అందించింది. మంథని మండలం ఆరెంద గ్రామానికి చెందిన మాసిరెడ్డి రాజేందర్ ప్రసాద్ శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్‌లో రూ.63 వేల ప్రీమియంతో బీమా పాలసీ తీసుకున్నారు. అయితే ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆయన దురదృష్టవశాత్తు మృతి చెందారు.
ఈ నేపథ్యంలో పాలసీ నిబంధనల ప్రకారం ఆయన నామినీ అయిన మాసిరెడ్డి శోభారాణికి రూ.12,84,000 విలువైన చెక్కును శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఈడీ శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. అంతేకాకుండా, ప్రతి నెలా రూ.6,000 చొప్పున 2045 నవంబర్ వరకు పెన్షన్ అందించనున్నట్లు సంస్థ ప్రతినిధులు వెల్లడించారు. ఈ విధంగా కుటుంబానికి మొత్తం రూ.26,52,000 విలువైన బీమా ప్రయోజనాన్ని అందించనున్నట్లు తెలిపారు. ప్రమాదంలో కుటుంబ పెద్దను కోల్పోయిన కుటుంబానికి ఈ ఆర్థిక భరోసా కొంత అండగా నిలవనుంది. ఈ కార్యక్రమంలో డీజీఎం సతీష్, ఆర్ఎం వెంకటరాజ్యం, మంథని బ్రాంచ్ మేనేజర్ కొట్టే సాగర్, ఎగ్జిక్యూటివ్స్ కొట్టే మధుకర్, సంతోష్, మౌనకర్, శ్రీకాంత్, ఏజెంట్లు చిట్యేసి రాజన్న, తోట వెంకటస్వామి, సతీష్, రఘు, గడ్డం మల్లయ్య, సుమన్, ఐలి కరుణాకర్, భువనేశ్వర్, లక్కాకుల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

'ఆక్వాన్' తుఫాన్ పట్ల అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలి

- జిల్లా కలెక్టర్ కె వెట్రిసెల్వి ఆదేశాలు

గాయత్రి న్యూస్ ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్
'ఆక్వాన్' తుఫాన్ పట్ల అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి చెప్పారు. స్థానిక కలెక్టరేట్ నుండి సోమవారం 'ఆక్వాన్' తుఫాన్ సంసిద్ధతపై రెవిన్యూ, సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో 'ఆక్వాన్' తుఫాన్ కారణంగా భారీ వర్షాలు, గాలులు వీస్తాయన్న వాతావరణ హెచ్చరికల దృష్ట్యా అధికారులు ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. ముంపు ప్రమాదం ఉన్న గ్రామాలలోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. గర్భిణీలు, వయోవృద్ధులు, పిల్లలు, దివ్యాంగులను సురక్షిత ప్రాంతాలకు చేర్చాలన్నారు. ముంపు గ్రామాలలోని ప్రజలను అత్యవసరంగా సురక్షిత ప్రాంతాలకు చేర్చేందుకు , బోట్లు సిద్ధం చేయాలనీ, సహాయక చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కల్వర్టులు, వాగులు కాజ్ వే లు దాటాకుండా ప్రమాద హెచ్చరికలు, బారికేడ్లు ఏర్పాటుచేసి ప్రజలను అప్రమత్తం చేసేందుకు సిబ్బందిని నియమించాలన్నారు. ఎక్కడా ఎటువంటి ప్రాణ నష్టం కలగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. నదులు, చెరువులు, కాలువలలోనికి ప్రజలు వెళ్లకుండా అప్రమత్తం చేయాలన్నారు. మండల, గ్రామ స్థాయి అధికారులు, సిబ్బంది అత్యవసరంగా సహాయక కార్యక్రమాలపై ముఖ్యంగా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలింపుపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. గర్భిణీలను దగ్గరలోని పిహెచ్సి లకు తరలించాలని, , వయోవృద్ధులు, పిల్లలు, దివ్యాంగులను సురక్షిత ప్రాంతాలకు చేర్చాలన్నారు. శిధిలావస్థలో ఉన్న భవనాలు, పూరిపాకలలో నివసించే వారిని అత్యవసరంగా పునరావాస కేంద్రాలకు తరలించాలన్నారు. తుఫాన్ తీవ్రతపై ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. రిజర్వాయర్లలో నీటి మట్టాలు, నీటి నిల్వ సామర్థ్యలను పరిశీలించి, అందుకు తగిన విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ముంపునకు గురయ్యే గ్రామాలను గుర్తించి ఆయా గ్రామాలలోని వారిని వెంటనే వారిని సురక్షిత ప్రాంతాలకు చేర్చేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. తుఫాన్ కారణంగా



పంటలు నష్టపోకుండా పంట రక్షణ చర్యలపై రైతులకు అవగాహన కలిగించాలన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె. అభిషేక్ గౌడ, నూజివీడు సబ్ కలెక్టర్ బి.వినూత్న, ఆర్డీఓలు లక్ష్మిప్రసన్న, రమణ, తహసీల్దార్లు, వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు, రెవిన్యూ అధికారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పిల్లల ప్రత్యేక ప్రజావాణి నిర్వహించి జిల్లా కలెక్టర్

- ప్రజావాణిలో పిల్లల నుండి వినతులు స్వీకరించారు.

మహదేవపూర్, నవంబర్ 16 (గాయత్రి న్యూస్)



పిల్లల హక్కులను పరిరక్షించడం, వారిజీవన విధానానికి సురక్షితమైన వాతావరణాన్ని కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. పిల్లల హక్కుల పరిరక్షణతో పాటు వారి సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఐడిఓసి కార్యాలయంలో బాలల హక్కుల వారోత్సవాల్లో భాగంగా పిల్లల ప్రత్యేక ప్రజావాణి నిర్వహించి పిల్లల నుండి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పిల్లల ప్రజావాణిలో 5 దరఖాస్తులు అందినట్లు వెల్లడించారు.పిల్లలు తమ సమస్యలను ఎలాంటి భయం లేకుండా స్వేచ్ఛగా అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. పిల్లల సమస్యలకు పరిష్కారం పొందేలా ప్రజావాణి ప్రాంగణంలో ప్రత్యేక డెస్క్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో యూనిసెఫ్ సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. విద్య, వైద్యం, పోషకాహారం, పిల్లల రక్షణ, మౌలిక సదుపాయాలు, సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలకు సంబంధించిన సమస్యలను పిల్లలు ప్రత్యేక డెస్క్ ద్వారా నేరుగా అధికారులకు తెలియజేయవచ్చన్నారు. బాల కార్మిక వ్యవస్థ రూపుమాపడం, బాల్యవివాహాలు, బాలలపై వేధింపులు, దోపిడీ వంటి సమస్యలపై ఫిర్యాదులు అందచేయాలని తెలిపారు. దరఖాస్తులు ఆధారంగా సంబంధిత శాఖల అధికారులు తక్షణ చర్యలు తీసుకుంటారని ఆయన స్పష్టం చేశారు. పిల్లల సమస్యల పరిష్కారానికి అధికారులు అత్యంత ప్రాధాన్యతనిస్తూ ప్రత్యేక శ్రద్ధ చూపాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, డీఆర్వో వసంత కుమారి, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి మల్లీశ్వరి, ఆర్డీఓ హరి కృష్ణ, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

భారీగా నామినేషన్ కు తరలిన టిడిపి నాయకులు

- టిడిపిలో చేరిన కొంతమంది యువకులు

గాయత్రి న్యూస్ ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్





ఏలూరు జిల్లా కుక్కునూరు మేజర్ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో టిడిపి కుక్కునూరు మండల అధ్యక్షులు నాగేశ్వరరావు, జనసేన మండల అధ్యక్షులు ఎం.యుగంధర్ ఆధ్వర్యంలో సర్పంచ్, వార్డు సభ్యుల నామినేషన్ కు భారీగా నాయకులు,కార్యకర్తలు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ములిశెట్టి నాగు సర్పంచ్ నామినేషన్ వేయగా, బిజెపి ధార్మిక రిమిక శాఖ జిల్లా కోకన్వీనర్ వాడపల్లి లక్ష్మీణాచార్యులు, కేసుబాక ముత్యాలు, సోడే లక్ష్మయ్య, కుక్కునూరు ప్రభావతి, కొట్ర లక్ష్మి, పైద రాజులు వార్డులకు నామినేషన్ దాఖలు చేశారు

టిడిపి లోకి యువకులు చేరిక :

ఉపాధిహామీ పథకం మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ శ్రావణ్ ఆధ్వర్యంలో కొంతమంది యువకులు సోమవారం టిడిపిలో చేరారు.టిడిపి మండల అధ్యక్షులు ములిశెట్టి నాగు, సొసైటీ మాజీ అధ్యక్షులు కోటగిరి సత్యనారాయణ,మాజీ ఎంపీపీ మాచర్ల గంగరాజు,మాజీ ఉప సర్పంచ్,ప్రస్తుత ఎంపీటీసీ పిచ్చుక రాజు,సీనియర్ నాయకులు కుచ్చర్లపాటి రమణరాజు,యూత్ నాయకులు వేల్పుల ప్రసాద్ వారికి పచ్చ కండువాలను కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

కోటి సోమవారం సందర్భంగా సర్వ పుష్పాలంకరణలో మార్కండేశ్వర స్వామి

మార్కాపురం, నవంబర్ 16 (గాయత్రి న్యూస్ ప్రతినిధి రామడుగు శివకుమార్):



కోటి సోమవారం పర్వదినాన్ని పురస్కరించుకుని మార్కాపురం పట్టణంలోని శ్రీ మార్కండేశ్వర స్వామి ఆలయంలో స్వామివారిని సర్వ పుష్పాలతో అత్యంత సుందరంగా అలంకరించారు. వివిధ రకాల పుష్పాలతో అలంకరించిన మార్కండేశ్వర స్వామివారు భక్తులకు విశేష దర్శనమిస్తున్నారు. స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు ఆలయానికి తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.

విజయవాడ కనకదుర్గమ్మను దర్శించుకున్న డాక్టర్ కందుల నాగరాజు దంపతులు

గాయత్రి న్యూస్







విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న శ్రీశ్రీశ్రీ కనకదుర్గమ్మ అమ్మవారిని శ్రీశ్రీశ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం చైర్మన్, ఏపీ ఆర్యవైశ్య మహాసభ పొలిటికల్ అవేర్‌నెస్ కమిటీ (పీఏసీ) చైర్మన్, మాజీ కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు, 43వ వార్డు కార్పొరేటర్ కందుల నళినీదేవి దంపతులు కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ప్రార్థించారు.

ఎల్.బి.ఆర్.సి.ఈ లో 'ఏఐ-డ్రైవన్ సైబర్‌సెక్యూరిటీ అండ్ క్వాంటం

- కంప్యూటింగ్" పై అధ్యాపక అభివృద్ధి శిక్షణా కార్యక్రమం

గాయత్రి న్యూస్

లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల లో జే.ఎన్.టీ.యు.కే కాకినాడ మరియు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగం (సీయస్ ఇఐటీ) వారి సంయుక్త ఆధ్వర్యంలో "ఎమర్జింగ్ ఫ్రాంటియర్స్ ఇన్ ఏఐ-డ్రైవన్ సైబర్‌సెక్యూరిటీ అండ్ క్వాంటం కంప్యూటింగ్" అనే అంశంపై ఐదు రోజుల అధ్యాపక అభివృద్ధి శిక్షణా కార్యక్రమం (ఎఫ్ ఎఫ్ డి పి)ను ఈ రోజు (ది:16-11-2026) ప్రారంభించారు. ఈ హైబ్రిడ్-మోడ్ (ఆన్లైన్ మరియు ఆఫ్ లైన్) కార్యక్రమానికి, కేంద్ర ప్రభుత్వ ఎలక్ట్రానిక్స్ మరియు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ (మేటీ) - ఐ ఎస్ ఈ ఏ ఫేజ్-××× ప్రాజెక్ట్ కింద ఆర్థిక సహాయం అందిస్తోంది. ఈ కార్యక్రమానికి సిలికాన్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకులు మరియు డైరెక్టర్ డా. అష్రాఫ్ అలీ షైక్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఆధునిక సైబర్ ముప్పులు మరియు క్వాంటం కంప్యూటింగ్ రంగాల మధ్య పెరుగుతున్న అనుసంధానాన్ని వివరిస్తూ, అధ్యాపకులు నిరంతరం సాంకేతికతను అప్‌గ్రేడ్ చేసుకోవాల్సిన అవశ్యకతను నొక్కిచెప్పారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల అకడమిక్ డీన్ డా. ఎం. శ్రీనివాసరావు మాట్లాడుతూ సాంకేతిక రంగంలో నూతన నైపుణ్యాలను అధ్యాపకులకు అందించేందుకు కళాశాల నిరంతరం కృషి చేస్తోందన్నారు. డా. ఎస్. పిచ్చిరెడ్డి డీన్ ,ఆర్‌డి క్వాంటం రెసిడెన్స్ మరియు డిజిటల్ ఫోరెన్సిక్స్ రంగాల్లో పెరుగుతున్న పరిశోధన అవకాశాలను ప్రస్తావించారు. సీయస్ ఐటీ విభాగాధిపతి మరియు ఎఫ్డి పి కన్వీనర్ డా. డి. రత్న కిషోర్ అతిథులకు స్వాగతం పలికి, ఐదు రోజుల పాటు నిర్వహించే ఈ శిక్షణ కార్యక్రమ ప్రణాళికను వివరించారు. ఈ వారం రోజుల పాటు జరిగే సెషన్లలో క్వాంటం సర్యూట్లు, అడ్వర్సేరియల్ సెక్యూరిటీ, హెల్త్‌కేర్‌లో జనరేటివ్ ఏఐ, ఏజెంటిక్ ఏఐ సెక్యూరిటీ ఆర్కిటెక్చర్లు, థ్రెట్ జీపీటీ వంటి ముప్పులు మరియు డీప్‌ఫేక్ ఫోరెన్సిక్స్ అంశాలపై నిపుణులు



ప్రసంగించనున్నారు.ఈ ఎఫ్ డి పి కి ఎక్కువగా ఆంధ్రప్రదేశ్,తెలంగాణ,తమిళనాడు,మహారాష్ట్ర, కర్ణాటక , ఒడిశా, ఛత్తీస్‌గఢ్ ఇంజనీరింగ్ కాలేజీల రీసెర్చ్ స్కాలర్స్ , అసిస్టెంట్ ఆసోసియేట్ ప్రొఫెసర్లు దాదాపు 415 మంది ఆన్లైన్ మరియు ఆఫ్ లైన్ లో హాజరయ్యారు . ఈ కార్యక్రమానికి కోఆర్డినేటర్లు డా. బి. భాను ప్రతాప్ రెడ్డి, డా. సిహెచ్. మలతి సిహెచ్. సాంబశివరావు మరియు ఎం. విజయ్ కుమార్ కో ఆర్డినేటర్లు గా వ్యవహరించారు .

10

పొగాకు కొనుగోళ్లపై సముచిత చర్యలు చేపట్టాలి జిల్లా కలెక్టర్ పి. రాజబాబు.

- ప్రైవేటు కంపెనీలతో చర్చించి రైతులకు తగిన సూచనలు అందించాలి..
- తుపాను ప్రభావంతో భారీ వర్షాల నేపథ్యంలో ముందస్తు చర్యలు చేపట్టాలి

గాయత్రి న్యూస్



సోమవారం ప్రకాశం జిల్లాలో పొగాకు కొనుగోళ్లకు సంబంధించి ప్రైవేటు కంపెనీల ప్రతినిధులతో వివరంగా చర్చించి సముచిత చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి. రాజబాబు సంబంధిత అధికారులను ఆదేశించారు.కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో వ్యవసాయ శాఖ అనుబంధ శాఖల అధికారులు, టొబాకో బోర్డు ప్రతినిధులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో పొగాకు పంట సాగును పరిమితికి మించి చేపట్టకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. తగిన అనుమతులు లేకుండా పొగాకు సాగు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. నిబంధనలకు అనుగుణంగా ఉన్న పొగాకుకు ప్రభుత్వం నిర్దేశించిన ధరలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు.పొగాకు కొనుగోలు కేంద్రాల వద్ద వ్యవసాయ శాఖ ప్రత్యేక అధికారులను నియమించినట్లు తెలిపారు. కొనుగోళ్లకు సంబంధించి రైతులు ఆయా అధికారులను సంప్రదించి వారి సూచనలు, సలహాలు తీసుకోవాలని సూచించారు. మండలాల వారీగా సర్వే నిర్వహించి పొగాకు సాగు చేస్తున్న రైతుల వివరాలను గుర్తించాలని అధికారులను ఆదేశించారు.

భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి



తుపాను ప్రభావంతో జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రాణ, ఆస్తి, పంట నష్టాలను నివారించేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. వ్యవసాయ, ఉద్యానవన, మత్స్య, విద్యుత్ తదితర శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పరిస్థితులను ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు.మత్స్యకారులను అప్రమత్తం చేసి సముద్రంలో చేపల వేటకు వెళ్లకుండా చూడాలని తెలిపారు.


ఘనంగా జనసేన ఇన్‌చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ జన్మదిన వేడుకలు

- కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి వాసంశెట్టి సుభాష్, కూటమి అగ్రనేతలు

గాయత్రి న్యూస్



రామచంద్రపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, కూటమి సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, రామచంద్రపురం మున్సిపల్ చైర్మన్ మేడిశెట్టి శేషారావు, ఏఎంసీ చైర్మన్ అక్కుల రిశ్వంత్ రాయ్ తదితర కూటమి నాయకులు చంద్రశేఖర్‌కు పుష్పగుచ్ఛాలు అందించి, కేక్ కట్ చేసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ.. పోలిశెట్టి చంద్రశేఖర్ విలువలకు, నిబద్ధతకు అత్యంత ప్రాధాన్యతనిచ్చే నాయకుడని ప్రశంసించారు. కూటమి ఐక్యత, ప్రజా సంక్షేమం, పార్టీ బలోపేతం కోసం నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. గత సార్వత్రిక ఎన్నికలతో పాటు ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ తనదైన కీలక పాత్ర పోషిస్తూ కూటమి అభ్యర్థుల విజయానికి విశేషంగా కృషి చేశారని గుర్తు చేశారు. భవిష్యత్తులో కూడా ప్రజలకు మరింత చేరువగా ఉంటూ, ప్రజాసేవలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.కూటమి సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ.. కూటమి పార్టీల మధ్య ఉన్న ఐక్యత, స్నేహభావం, పరస్పర సహకారం ఇలాగే చిరకాలం కొనసాగాలని ఆకాంక్షించారు. మంచి మనసు, కలుపుగోలుతనం కలిగిన పోలిశెట్టి చంద్రశేఖర్ తనదైన శైలిలో రాజకీయాల్లో ముందుకు సాగుతూ, అందరినీ కలుపుకొని పోయే వ్యక్తిగా కూటమి కుటుంబంలో ఒక సభ్యుడిగా కలిసిపోయారని ఆనందం వ్యక్తం చేశారు. ఆయనకు భగవంతుడు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, మరిన్ని విజయాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ జన్మదిన వేడుకలు కూటమి నాయకులు, కార్యకర్తల మధ్య స్నేహపూర్వక వాతావరణంలో ఉత్సాహంగా సాగాయి. పట్టణ టిడిపి అధ్యక్షులు ఉండవెల్లి శివ, ఏఎంసి డైరెక్టర్ నారపురెడ్డి బలరాం, క్లస్టర్ 2 ఇన్చార్జి కంచుమర్తి బాబూ రావు,పలువురు కౌన్సిలర్లు, నాయకులు, జనసేన శ్రేణులు చంద్రశేఖర్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు.



వై ఎస్ ఆర్ సి పి నుంచి టి డి పి లోకి చేరిన ఏడుగురు కార్యకర్తలు

గాయత్రి న్యూస్



మండల పరిధి లోని గెద్దనాపల్లి శివారు బక్కివారిపేటకు చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు ఏడుగురు ముమ్మిడివరం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు.పార్టీలో చేరిన వారిలో గోడి రమేష్, కాగిత లోవరాజు, బల్లా శ్రీను, బల్లా రాజు, మాదే శ్రీనివాసరావు, బల్లా రాజు, బల్లా గణపతి ఉన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుత్తుల సాయి , కాట్రేనికోన మండల నాయకులు దాట్ల పవన్ , గెద్దనాపల్లి ఎంపీటీసీ దంతులూరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

లింగంపర్తి అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా బాలల హక్కుల వారోత్సవాలు

- సీడీపీఓ పద్మావతి సూచనలతో అవగాహన కార్యక్రమం
- బాలల హక్కులు, రక్షణ చట్టాలు, జాతీయ దత్తతపై తల్లిదండ్రులకు అవగాహన

గాయత్రి న్యూస్



ఏలేశ్వరం మండలం లింగంపర్తి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో అంతర్జాతీయ బాలల హక్కుల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. సీడీపీఓ పద్మావతి సూచనల మేరకు సూపర్వైజర్ సూర్యకుమారి ఆధ్వర్యంలో "నా రోజు- నా హక్కులు -నా భవిష్యత్తు" అనే నినాదంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా బాలల హక్కులు, వారి రక్షణకు సంబంధించిన చట్టాలు, జాతీయ దత్తతపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. బాల కార్మిక వ్యవస్థ, బాల్యవివాహాలు, బాలల అక్రమ రవాణా, శారీరక, మానసిక వేధింపుల నుంచి చిన్నారులను రక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వివరించారు. బాలలపై ఎలాంటి వేధింపులు, అన్యాయాలు జరిగినా వెంటనే 1098 చైల్డ్ హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేసి సహాయం పొందాలని సూచించారు. బాలల హక్కులు, భద్రతతో పాటు వారి ఉజ్వల భవిష్యత్తుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు నాగలక్ష్మి, నూకరత్నం, చిన్న నూకరత్నం, హెల్పర్లు, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సోమందేపల్లి మండలం కూటమి సర్పంచ్ అభ్యర్థిగా సిసి హరిదాస్

గాయత్రి న్యూస్



మండల లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సిసి హరి దాస్ ని సర్పంచ్ అభ్యర్థిగా ఎన్నుకోవడం జరిగింది. రాష్ట్ర మంత్రివర్యులు సవితమ్మ మరియు మండలం కూటమి నాయకులు ఆధ్వర్యంలో సీసీ హరి దాస్ కూటమి సర్పంచ్ అభ్యర్థిగా నియమించడం జరిగింది. సిసి హరిదాస్ ని కూటమి సర్పంచ్ అభ్యర్థిగా ఎన్నుకోవడంతో మండలంలోని కూటమి నాయక్ సంబరాలు చేసుకున్నారు. సి సి హరిదాస్ మాట్లాడుతూ ఈరోజు నన్ను సర్పంచ్ గా ఎన్నుకుని నాపై నమ్మకము ఉంచి ఈ గొప్ప బాధ్యత నూ అప్పగించినందుకు మంత్రివర్యులు సవితమ్మకు మరియు మండల కూటమి నాయకులకు కార్యకర్తలకు మరియు నాకు అండగా నిలిచిన ప్రతి కార్యకర్తకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ పదవి నాకు అధికారం కాదు ప్రజలకు సేవ చేసే గొప్ప అవకాశం. మీ అందరి సహకారంతో మన గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానని తెలియజేశారు. మీ సహకారం ఎల్లప్పుడూ ఇలాగే ఉండాలని. అలాగే కూటమి ప్రభుత్వం అభివృద్ధి పథంలో ముందుకు వెళుతుందని రాబోయే రోజుల్లో నన్ను సర్పంచ్ గా గెలిపించుకుంటే మరింత అభివృద్ధికి తోడ్పడతానని సీసీ హరిదాస్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఏడిద రోడ్డులో పోలేరమ్మ ఆలయ నిర్మాణానికి శంఖుస్థాపన చేసిన ఎమ్మెల్యే వేగుళ్ల...



గాయత్రి న్యూస్

మండపేట పట్టణంలోని ఏడిద రోడ్డులో శ్రీ పోలేరమ్మ అమ్మవారి ఆలయ నిర్మాణ శంఖుస్థాపన కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ పవిత్ర కార్యక్రమంలో రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు ముఖ్య అతిథిగా విచ్చేసి, శాస్త్రోక్తంగా కొబ్బరికాయ కొట్టి ఆలయ నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇనపకోళ్ళ సత్యనారాయణ (ఐఎస్ఎన్), 1వ వార్డు కౌన్సిలర్ చుండ్రు కుమార్, 15వ వార్డు కౌన్సిలర్ దోర కాశీ విశ్వనాధం, 27వ వార్డు కౌన్సిలర్ వేల్పూరి వెంకటలక్ష్మి ముత్తు, 35వ వార్డు కౌన్సిలర్ కురుపూడి రామకృష్ణ, మాజీ కౌన్సిలర్ బొక్కా సరస్వతి, లేగా పండు, పొలమూరి శ్రీను, లేగా వెంకన్న, చిలుకూరి బాపిరాజు, టేకి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

కొచ్చర్ల కూటమి సర్పంచ్ అభ్యర్థిగా బుసనబోయిన లక్ష్మి ఎంపిక



-గ్రామ పెద్దలు కూటమి నాయకుల సమక్షంలో నిర్ణయం

గాయత్రి న్యూస్

ఏలూరు జిల్లా, కలిదిండి మండలం, కొచ్చర్ల గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో కూటమి తరపున సర్పంచ్ అభ్యర్థి ఎంపికపై కీలక నిర్ణయం తీసుకున్నారు. గ్రామ పెద్దలు, కూటమి నాయకులతో నిర్వహించిన సమావేశంలో బుసనబోయిన పేర్రాజు గారి సతీమణి బుసనబోయిన లక్ష్మిని కూటమి సర్పంచ్ అభ్యర్థిగా ఎంపిక చేశారు.కైకలూరు నియోజకవర్గ శాసనసభ్యులు, గవర్నమెంట్ అస్యూరెన్స్ కమిటీ చైర్మన్ డా. కామినేని శ్రీనివాస్, గ్రామ పెద్దల సమక్షంలో లక్ష్మీ పేరును అధికారికంగా ప్రకటించారు.ఈ సందర్భంగా కూటమి నాయకులు, గ్రామ ప్రజలు, పెద్దలు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిని లక్ష్యంగా చేసుకుని ప్రతి ఒక్కరూ సమిష్టిగా కూటమి అభ్యర్థి విజయానికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామ ప్రజల మద్దతుతో ఎన్నికల్లో విజయం సాధించే దిశగా అందరూ ఐక్యంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసన మండలి సభ్యులు కమ్మిలి విట్టల్ రావు మరియు తదితర గ్రామ నాయకులు పాల్గొన్నారు.

శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లికార్జున స్వామివారి దేవస్థానములలో శ్రీ స్వామివార్ల పునఃప్రతిష్ఠా మహోత్సవం

గాయత్రి న్యూస్

పల్నాడు జిల్లా, చిలకలూరిపేట మండలం, బొప్పూడి గ్రామంలో కొలువైయున్న శ్రీ భూ సమేత శ్రీ చెన్నకేశవ స్వామివారి దేవస్థానము మరియు శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లికార్జున స్వామివారి దేవస్థానములలో శ్రీ స్వామివార్ల పునఃప్రతిష్ఠా మహోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించబడుచున్నవి. స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీ పరాభవ నామ సంవత్సర కార్తీక మాస శుభ తరుణంలో, తేదీ 20-11-2026 శుక్రవారం ఉదయం 9.45 గంటలకు ఈ వేడుకలు ప్రారంభమవుతాయి. ఈ మహోత్సవంలో భాగంగా ధ్వజస్తంభముల ప్రతిష్ఠాపనతో పాటు శ్రీ విజయ గణపతి, శ్రీ నందీశ్వర, శ్రీ చండీశ్వర, శ్రీ చక్ర మరియు శిఖర ప్రతిష్ఠాపన కార్యక్రమాలు శాస్త్రోక్తంగా జరగనున్నాయి. అవధూత దత్త పీఠ పరమపూజ్య శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ వారి కరకమల సంజాతులు, అవధూత దత్త పీఠ ఉత్తరాధిపతి పూజ్యశ్రీ దత్త విజయానంద తీర్థ స్వామీజీ వారి దివ్య కరకమలములచే ఈ ప్రతిష్ఠాపన కార్యక్రమాలు నిర్వహించబడతాయి. పూజ్యుల దివ్య సన్నిధిలో జరిగే ఈ వేడుకకు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు గౌరవ న్యాయమూర్తి జస్టిస్ బొప్పూడి కృష్ణ మోహన్ (వ్యవస్థాపక కుటుంబ సభ్యులు), గుంటూరు ప్రధాన జిల్లా న్యాయమూర్తి బి. సాయి కళ్యాణ్ చక్రవర్తి, మరియు దేవదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కె. కన్నబాబు విచ్చేస్తున్నారు. వీరితో పాటు దేవదాయ ధర్మదాయ శాఖ కమిషనర్ కె. రామచంద్ర మోహన్, పల్నాడు జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతిక శుక్ల, ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ డాక్టర్ పి.వి. చలపతిరావు వంటి ఉన్నతాధికారులు పాల్గొంటున్నారు. అలాగే అటవీ శాఖ సలహాదారు పి. మల్లికార్జునరావు, దేవదాయ శాఖ చీఫ్ ఇంజనీర్ జి.వి.ఆర్. శేఖర్, స్థపతి పి. పరమేశ్వరప్ప మరియు రిటైర్డ్ ఐ.ఏ.ఎస్. డా॥ యం. హరి జవహర్‌లాల్ ఈ కార్యక్రమంలో పాలుపంచుకుంటున్నారు. భక్తజనులందరూ విచ్చేసి స్వామివార్ల కృపాకటాక్షములకు పాత్రులు



కావలసిందిగా ఆలయ అధికారులు సాదరంగా ఆహ్వానిస్తున్నారు. ఈ ఆహ్వాన పత్రికను శ్రీ చెన్నకేశవ స్వామివారి మరియు శ్రీ మల్లేశ్వర స్వామివారి దేవస్థానముల సహాయ కమిషనరు మరియు కార్యనిర్వహణాధికారి శ్రీమతి టి. సుభద్ర జారీ చేశారు.

కత్తిపూడిలో హోరెత్తిన సర్పంచ్ అభ్యర్థి వెన్నా పద్మ శివ ప్రచారం

- కొండవారిపేటలో ఇంటింటా ప్రచారంలో ప్రజలు అడుగడుగునా బ్రహ్మరథం
- ప్రచారంలో పాల్గొన్న ఏపీఆర్డీసీ వెన్నా శివ, బీజేపీ నేత చిలుకూరి రామ్‌కుమార్





గాయత్రి న్యూస్

మండలంలో కత్తిపూడి గ్రామంలో సర్పంచ్ ఎన్నికల ప్రచారం హోరెత్తుతోంది. గ్రామంలోని కొండవారిపేటలో సర్పంచ్ అభ్యర్థి వెన్నా పద్మ శివ ఎన్నికల ప్రచారం ఉత్సాహంగా సాగింది. రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వెన్నా శివ, బీజేపీ నేత చిలుకూరి రామ్‌కుమార్ ప్రచారంలో పాల్గొని అభ్యర్థి వెన్నా పద్మ శివతో కలిసి ఇంటింటికీ వెళ్లి గ్రామ ప్రజలను కలుసుకున్నారు. ఎన్నికల్లో కూటమి అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రచారానికి వచ్చిన వెన్నా పద్మ శివకు గ్రామ ప్రజలు పూలవర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో శంఖవరం మండల జడ్పీటీసీ కంచిబోయిన వీర వెంకటరమణ (శ్రీను), తుని జోన్ ఆత్మ కమిటీ వైస్ చైర్మన్ కరణం సుబ్రహ్మణ్యం, జనసేన మండల అధ్యక్షుడు గాబు సుభాష్, కత్తిపూడి సొసైటీ చైర్మన్ గాబు కృష్ణమూర్తి, మాజీ ఎంపీటీసీ సాధనాల లక్ష్మిబాబు, గ్రామ అధ్యక్షుడు కేలంగి జన, టీడీపీ ఒకటో వార్డు అభ్యర్థిని చోడపునీడి సత్యవేణి బాబ్జి, నీటి సంఘ అధ్యక్షులు దేశీలింక వెంకటరమణ, ఎంపీటీసీ సభ్యులు కొయ్యా రమణ, గాబు పావని శివ, ఆలపు సత్యనారాయణ, నక్కా శ్రీను, జ్యోతుల శివ , రౌతు శివ, కీర్తి మురళి, గ్రంధి చక్రి, కోలా వెంకట్ టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజల పక్షాన నిలిచే నాయకత్వానికే పట్టం కట్టండి అభివృద్ధి మా బాధ్యత

- కూటమి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి గాజింగం వల్లీదేవి సత్తిబాబు ఎన్నికల ప్రచారంలో జోరు
- గ్రామ రూపురేఖలను పూర్తిగా మారుస్తామని హామీ
- ట్రాఫిక్, సంత మార్కెట్, సులభ్ కాంప్లెక్స్, ఇండ్ల స్థలాలు వంటి సమస్యల పరిష్కారానికి పెద్దపీట





గాయత్రి న్యూస్

తూర్పుగోదావరి జిల్లా గోకవరం గ్రామంలో ఎన్నికల సమరం రోజురోజుకూ వేడెక్కుతోంది. ఈ ఎన్నికల బరిలో కూటమి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి గాజింగం వల్లీదేవి సత్తిబాబు ప్రజా మద్దతుతో జోరుగా ముందుకు సాగుతున్నారు. స్థానిక ప్రజల అవసరాలు, దీర్ఘకాలిక సమస్యలపై పూర్తి స్థాయిలో స్పందిస్తున్న ఆయన, గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తానని స్పష్టమైన ప్రణాళికతో ప్రచారం నిర్వహిస్తున్నారు.గ్రామంలో ప్రధానంగా ఎదురవుతున్న ట్రాఫిక్ ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని ఆయన ప్రకటించారు. అలాగే గత కొంతకాలంగా అసంపూర్తిగా మిగిలిపోయిన సంత మార్కెట్ భవనాల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసి వ్యాపారులకు, ప్రజలకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పిస్తామన్నారు. ప్రజా సౌకర్యార్థం గ్రామంలో నూతన సులభ్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టడంతో పాటు, ఇల్లు లేని పేదలందరికీ త్వరితగతిన ఇండ్ల స్థలాలు మంజూరు అయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలోని శ్మశాన వాటికను మోడల్ శ్మశాన వాటికగా అభివృద్ధి చేస్తామని తెలిపారు.యువతకు క్రీడల పట్ల ఆసక్తి పెంచేందుకు అధునాతన ఆటస్థలాలను అందుబాటులోకి తెస్తామని, ఆరోగ్యం పై శ్రద్ధ చూపే వృద్ధులు, మహిళల కోసం ఆహ్లాదకరమైన వాకింగ్ ట్రాక్ నిర్మిస్తామని హామీ ఇచ్చారు. వీటితో పాటు గ్రామస్థులందరికీ సకాలంలో నాణ్యమైన వైద్య సేవలు అందేలా వైద్య మౌలిక వసతులను బలోపేతం చేస్తామని చెప్పారు. సర్పంచ్‌గా గెలిచిన వెంటనే ప్రాధాన్యతా క్రమంలో గ్రామ రూపురేఖలను పూర్తిగా మారుస్తానని, ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేస్తానని ఆయన నొక్కి చెప్పారు. కూటమి నాయకులు, గ్రామ ప్రజల సహకారంతో గోకవారాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని పేర్కొంటూ, రాబోయే ఎన్నికల్లో తనకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.

ధర్మవరంలో వైసీపీ సర్పంచ్ అభ్యర్థి సీతారామరాజుకు ప్రజల బ్రహ్మరథం

- ప్రచారంలో పాల్గొన్న రాష్ట్ర అధికార ప్రతినిధి ముదునూరి
- అడుగడుగునా హారతులు.. పూల వర్షంతో ఘన స్వాగతం
- 7, 8 వార్డుల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించిన సీతారామరాజు
- గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని హామీ





గాయత్రి న్యూస్

కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ధర్మవరంలో గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రచారం జోరందుకుంది. ప్రత్తిపాడు నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి ముద్రగడ గిరిబాబు బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా బరిలో నిలిచిన రాష్ట్ర అధికార ప్రతినిధి, నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు ముదునూరి మురళీకృష్ణంరాజు సోదరుడు ముదునూరి సీతారామరాజుకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది. ఈ నేపథ్యంలో నవంబర్ 16న సీతారామరాజు తన సోదరుడు ముదునూరి మురళీకృష్ణంరాజు, గ్రామ సీనియర్ నాయకులు, పార్టీ శ్రేణులతో కలిసి 7, 8 వార్డుల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తనతో పాటు 7వ వార్డు అభ్యర్థి ఊబ రత్నశారా జెస్సీ భాయ్, 8వ వార్డు అభ్యర్థి అంబటి రాజు రాణిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

అడుగడుగునా హారతులు.. పూల వర్షం!

ప్రచారంలో భాగంగా సీతారామరాజు, మురళీకృష్ణం రాజుకు మహిళలు మంగళహారతులతో స్వాగతం పలకగా, పలుచోట్ల పూల వర్షం కురిపిస్తూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. ప్రజలు వారికీ బ్రహ్మరథం పట్టారు. గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, వారి కష్టసుఖాల్లో తోడుగా నిలిచి ధర్మవరం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని సీతారామరాజు హామీ ఇస్తూ ప్రచారం కొనసాగించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

తండ్రి జ్ఞాపకార్థంగా శ్మశాన వాటిక అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన తనయుడు.

- 1,500 మందికి పైగా అన్నదానం-
సొంత ఊరి అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి.

గాయత్రి న్యూస్
తండ్రి 14వ వర్ధంతిని పురస్కరించుకుని కాటం రెడ్డి వంశీకృష్ణారెడ్డి తన సొంత ఊరి అభివృద్ధికి మరో ముందడుగు వేశారు. కల్లూరుపల్లి హౌసింగ్ బోర్డు పరిధిలోని కల్లూరుపల్లిలో గ్రామ ప్రజలతో కలిసి శ్మశాన వాటిక అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.స్వర్గీయ కాటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి 14వ వర్ధంతి సందర్భంగా ఈ సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి, సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడంతోపాటు 1,500 మందికి పైగా ప్రజలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో 33వ డివిజన్ కార్పొరేటర్ అరవ శాంతి, భర్త అరవ శ్రీనివాసులు, కాటంరెడ్డి వంశీకృష్ణారెడ్డి, ఆయన సతీమణి కాటంరెడ్డి ప్రగతిపూర్ణ రెడ్డి, కుటుంబ సభ్యులు, పిల్లలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.వర్ధంతి సందర్భంగా ఏర్పాటు చేసిన స్మారక వివరాల ప్రకారం, స్వర్గీయ కాటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి .కుటుంబ సభ్యులు భార్య కాటంరెడ్డి గిరిజమ్మ, కుమారుడు కాటంరెడ్డి వంశీకృష్ణ రెడ్డి, కోడలు కాటంరెడ్డి ప్రగతిపూర్ణ రెడ్డి, మనుమడు కాటంరెడ్డి క్రిష్ రెడ్డి, మనుమరాలు కాటంరెడ్డి ఖ్యాతి రెడ్డి, కుటుంబ సభ్యులందరూ కలిసి ఆయన ఆశయాలకు అనుగుణంగా సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావడం అభినందనీయం.తన తండ్రి వర్ధంతి సందర్భంగా మాత్రమే కాకుండా, గతంలో తన తాతగారి జ్ఞాపకార్థం కూడా పలు సేవా కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తూ వస్తున్న వంశీకృష్ణారెడ్డి, సొంత గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేయడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఎక్కడో ఉద్యోగాలు చేస్తూ, వ్యాపారాలు నిర్వహిస్తూ స్థిరపడినప్పటికీ తమ సొంత ఊరిని మరిచిపోకుండా, ఊరి అభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలనే గొప్ప ఆలోచన ప్రతి ఒక్కరిలో ఉండాలని ఈ సందర్భంగా పలువురు



అభిప్రాయపడ్డారు.సొంత ఊరిపై మమకారం, గ్రామ ప్రజల పట్ల బాధ్యత, సమాజానికి తిరిగి ఏదైనా చేయాలనే తపన వంశీకృష్ణారెడ్డిలో ప్రత్యేకంగా కనిపిస్తున్నాయి. వ్యక్తిగత అభివృద్ధితో పాటు, తాము పుట్టి పెరిగిన ఊరి అభివృద్ధికి కూడా తమ వంతు కృషి చేయాలనే ఆయన సేవా దృక్పథం అందరికీ ఆదర్శంగా నిలుస్తోంది.ఇదే సేవా స్ఫూర్తితో కల్లూరుపల్లిలోనే కాకుండా నెల్లూరు నగరంలో కూడా మరిన్ని అభివృద్ధి, సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు ఉపయోగపడే విధంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

59వ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా మైలవరం శాఖా గ్రంధాలయం నందు కవి సమ్మేళనం,రచయితల సందేశం



గాయత్రి న్యూస్
అనే కార్యక్రమం నిర్వహించడమైనది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన టీ . వెంకటేశ్వరరావు (విశ్రాంతి తెలుగుఉపాధ్యాయులు), పాటిబండ్ల. శ్రీనివాసరావు (య స్ . వి . ఆ ర్ . జి . య స్ . ఆ ర్ . పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు), లింగాల ఆనంద నిరీక్షణ కుమార్ మరియు శామ్యూల్.ఆనంద్ తెలుగు కవులను, రచయితలను స్మరించుకుంటూ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా టి.వెంకటేశ్వరావు మాట్లాడుతూ తెలుగు సాహిత్యం అంటేనే వేల సంవత్సరాల చరిత్ర,భక్తి,విప్లవం అన్నీ కలిసిన ఒక గొప్ప ప్రవాహం. కవులు రచయితలు లేకపోతే తెలుగు ఇంత తియ్యగా ఉండేది కాదు అని వివరించారు. తదుపరి పాటిబండ్ల.శ్రీనివాసరావు తెలుగులో మొదటి కావ్యం ఆంధ్ర మహాభారతం దీనిని నన్నయ భ్రాశాడు అందుకే ఆదికవి అంటారని వివరించారు. అలాగే తిక్కన,త్యాగరాజు, అన్నమయ్య, వేమన,మొదలవుకవుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠకులు విద్యార్థినీ విద్యార్థులు మరియు గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఈనెల 18 నుండి గ్రామపంచాయతీ ఎన్నికలకు నోటిఫికేషన్



గాయత్రి న్యూస్
బాపట్ల జిల్లా వేమూరు నియోజకవర్గం అమృతలూరు మండల పరిధి లోని 15 గ్రామ పంచాయతీ ఎన్నికలకు సోమవారం అధికారులు నోటిఫికేషన్ జారీ చేశారు. ఆమేరకు జిల్లా సహాయ ఎన్నికల అధారిటీ,అమృతలూరు మండల ఎంపీడీవో,చదలవాడ ఉమాదేవి మాట్లాడుతూ ఈ నెల 29వ తేదీన జరుగు సాధారణ ఎన్నికలకు సంబంధించి 18 నుంచి 20వ తేదీ వరకు మండలంలో నిర్ణయించిన కేంద్రాల్లో నామినేషన్ లు స్వీకరిస్తారు.21న స్క్రూటినీ, 22న అభ్యంతరాలు,23న అభ్యంతరాల పరిశీలన,24న నామినేషన్ ల ఉపసంహరణకు అవకాశం ఉందన్నారు.29న ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్,అదేరోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి ఓట్ల లెక్కింపు నిర్వహిస్తారన్నారు.ఓట్ల లెక్కింపు పూర్తి అయిన వెంటనే ఫలితాలు ప్రకటించనున్నట్లు తెలిపారు.అనివార్య కారణాలవల్ల పోలింగ్ ఆగిపోయిన ఎడల ఈనెల 30వ తేదీ ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు రీపోలింగ్ జరుగుతుందని,అదే రోజు మధ్యాహ్నం రెండు గంటల నుండి ఓట్ల లెక్కింపు పూర్తయిన వెంటనే ఫలితాలు ప్రకటిస్తారని తెలిపారు.

తక్కెళ్ళపాడు-రామచంద్రుని పేట సెగ్మెంట్ ఎంపీటీసీగా విజయం సాధించిన

- విజమూరి మరియమ్మకు తన్నీరు నాగేశ్వరరావు శుభాకాంక్షలు



గాయత్రి న్యూస్
జగ్గయ్యపేట నియోజకవర్గంలో ఇటీవల జరిగిన ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికల్లో తక్కెళ్ళపాడు--రామచంద్రునిపేట సెగ్మెంట్ ఎంపీటీసీగా 72 ఓట్ల మెజార్టీతో విజయం సాధించిన విజమూరి మరియమ్మ జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా జగ్గయ్యపేట పట్టణంలోని నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విజమూరి మరియమ్మ శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు.ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తూ, ప్రజలకు అందుబాటులో ఉంటూ మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన విభాగ ఉపాధ్యక్షులు బజార్ సాయి, నియోజకవర్గ ప్రచార విభాగ అధ్యక్షులు బైరబోయిన బాబు, మాజీ సర్పంచ్ అదిమల్ల ముత్యాలు, అదిమల్ల ఏసోబు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చెక్ బౌన్స్ కేసులో ముద్దాయికి 3 నెలల జైలు!

-రూ.6 లక్షల నష్టపరిహారం చెల్లించాలని ప్రత్తిపాడు న్యాయస్థానం ఆదేశం

గాయత్రి న్యూస్
చెక్ బౌన్స్ కేసులో ప్రత్తిపాడు న్యాయస్థానం కీలక తీర్పు వెలువరించింది. సుదీర్ఘ విచారణ అనంతరం ముద్దాయికి మూడు నెలల జైలు శిక్ష విధించడంతో పాటు ఫిర్యాదుదారుడికి రూ.6 లక్షల నష్టపరిహారం చెల్లించాలని ఆదేశించింది. వివరాల్లోకి వెళితే.. సీసీ నెంబర్ 251/2018గా నమోదైన ఈ కేసులో ప్రత్తిపాడు గ్రామానికి చెందిన సత్యాడ జానకిదేవి ముద్దాయిగా ఉన్నారు. ఈ కేసులో ఇరుపక్షాల వాదనలు, సాక్ష్యాధారాలను పరిశీలించిన న్యాయస్థానం తీర్పు ప్రకటించింది. ఫిర్యాదుదారు నక్కా సింహాచలం తరఫున న్యాయవాది పలివెల నాగేంద్ర రాజు సమర్థవంతంగా వాదనలు వినిపించారు. చెక్ బౌన్స్‌కు సంబంధించిన చట్టపరమైన అంశాలను కోర్టు దృష్టికి తీసుకువెళ్లారు. న్యాయవాది వాదనలు, సమర్పించిన ఆధారాలను పరిశీలించిన న్యాయస్థానం ముద్దాయి సత్యాడ జానకిదేవికి మూడు నెలల జైలు శిక్ష విధించింది. అంతేకాకుండా ఫిర్యాదుదారుడికి రూ.6 లక్షల నష్టపరిహారం చెల్లించాలని ఆదేశించింది. చెక్కుల జారీ విషయంలో బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తే చట్టపరమైన పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని ఈ తీర్పు స్పష్టం చేసింది. న్యాయస్థానం తీర్పు న్యాయవ్యవస్థపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని మరింత బలపరుస్తుందని ఫిర్యాదుదారు తరఫు న్యాయవాది పలివెల నాగేంద్ర రాజు పేర్కొన్నారు.



రౌతుపాలెంలో కూటమి సర్పంచ్ అభ్యర్థి నిమ్మల రాంబాబు ఇంటింటా ప్రచారం

- గ్రామ అభివృద్ధే లక్ష్యంగా ప్రజల్లోకి..
- అడుగడుగునా ఘన స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు
- ప్రజలతో మమేకమవుతూ మద్దతు కోరుతున్న రాంబాబు



గాయత్రి న్యూస్
ప్రత్తిపాడు మండలం రౌతుపాలెం గ్రామంలో కూటమి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి నిమ్మల రాంబాబు ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. ఇంటింటికీ వెళ్లి గ్రామస్తులను కలుస్తూ తనకు మద్దతుగా నిలిచి గెలిపించాలని అభ్యర్థిస్తున్నారు. ప్రచారంలో భాగంగా గ్రామంలో అడుగుపెట్టిన ప్రతిచోటా ఆయనకు ప్రజలు ఘన స్వాగతం పలుకుతున్నారు. ప్రజలతో మమేకమవుతూ గ్రామ సమస్యలను తెలుసుకుంటూ, గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇస్తూ ముందుకు సాగుతున్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కొంగన కుమారస్వామి, కోలా ధనబాబు, నేదుళ్ళ జోగేశ్వరరావు, నేదుళ్ళ సత్యనారాయణ, సిరిబోలు సత్యనారాయణ, హరిదాసుల శివ, హరిదాసుల గంగాధర్, నిమ్మల సుబ్బారావు, నిమ్మల శ్రీనివాస్, జానకి శివ, కొప్పన నాగేశ్వరరావు, సువర్ణం బసవ లింగేశ్వరరావు, నేదుళ్ళ ఆనంద్, సిరిబోలు ఏసు, అమరపల్లి రాజబాబు, దాసరి రాంబాబు, దాసరి పండు, కుండల శ్రీను, బుద్దాల అప్పారావు, కోలా వాసు, కోలా రాజేష్, నాగళ్ల రాజేష్ తదితరులు పాల్గొన్నారు

భస్మాభిషేకంతో పులకించిన కోరుకొల్లు సోమేశ్వర క్షేత్రం!

-కార్తీక తొలి సోమవారం శివనామస్మరణతో మార్మోగిన ఆలయం

గాయత్రి న్యూస్
కార్తీక మాసం తొలి సోమవారం సందర్భంగా ఏలూరు జిల్లా, కలిదిండి మండలం, కోరుకొల్లు గ్రామంలోని పాటిమీద వెలసిన శ్రీ పార్వతీ సమేత శ్రీ సోమేశ్వర స్వామి వారి ఆలయం భక్తజన సందోహంతో కళకళలాడింది. కార్తీక మాస మహోత్సవాల్లో భాగంగా పరమశివునికి "భస్మాభిషేకాన్ని" ఆలయ అర్చకులు శ్రీ స్వర్ణ వెంకటేశ్వర్లు శాస్త్రోక్తంగా, అత్యంత వైభవంగా నిర్వహించారు. వేదమంత్రోచ్ఛారణలు, శివనామస్మరణల మధ్య జరిగిన ఈ అభిషేక కార్యక్రమం భక్తులను ఆధ్యాత్మిక ఆనందంలో ముంచెత్తింది.





ఆలయ చైర్మన్, ధర్మకర్తల మండలి సభ్యులు, శివస్వాములు, అయ్యప్ప స్వాములు, స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఈఓ శింగనపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ నెల 19వ తేదీ గురువారం దేవస్థానంలో "లక్ష బిల్వార్చన" మహా పూజా కార్యక్రమం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ విశిష్ట పూజా కార్యక్రమానికి శివస్వాములు, సర్వమాలధార స్వాములు, మహిళా భక్తులు, భక్తజనం అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారి సేవలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

75వ సారి రక్తదానం చేసిన వి5 న్యూస్ ఉమ్మడి ప్రకాశం జిల్లా స్టాఫర్ వి. రాజు

- 18 ఏళ్ల వయస్సు నుంచి రక్తదానం..
- 43 ఏళ్ల వయస్సులో 75వసారి రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచిన రాజు,

గాయత్రి న్యూస్
పత్రికా దినోత్సవాన్ని పురస్కరించుకుని మార్కాపురం పట్టణంలోని ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన రక్తదాన శిబిరంలో వి5 న్యూస్ ఉమ్మడి ప్రకాశం జిల్లా స్టాఫర్ వి. రాజు పాల్గొని 75వసారి రక్తదానం చేశారు.18 సంవత్సరాల వయస్సు నుంచే రక్తదానం చేయడం ప్రారంభించిన రాజు, ప్రస్తుతం 43 సంవత్సరాల వయస్సులో 75వసారి రక్తదానం చేయడం విశేషం. రక్తదానం ద్వారా ఎంతోమంది ప్రాణాలను కాపాడవచ్చనే సంకల్పంతో గత 25 సంవత్సరాలుగా నిరంతరంగా రక్తదానం చేస్తూ సేవాభావాన్ని చాటుకుంటున్నారు.రక్తదానం చేయడం ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా భావించాలని, ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని ఈ సందర్భంగా రాజు పిలుపునిచ్చారు. 75వసారి రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచిన వి. రాజును. ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు ఐవీ సుబ్బారావు. రమణ.పలువురు అభినందించారు.



వెల్వడంలో భారీ జనసందోహంమధ్య టిడిపి అభ్యర్థి వేమిరెడ్డిశ్రీనిజ మరియు 14మందివార్డుసభ్యులు నామినేషన్





గాయత్రి న్యూస్

వెల్వడం గ్రామంలో ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో భారీ జనసందోహంతో వేమిరెడ్డి శ్రీనిజ కూటమి సర్పంచ్ అభ్యర్థిగా మరియు 14 మంది వార్డులు సభ్యులు నామినేషన్ దాఖలు చేశారు.ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్న గ్రామ ప్రజలు, నాయకులు, కార్యకర్తలతో నామినేషన్ ర్యాలీ సందడిగా సాగింది.గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, పారదర్శక పాలన అనే అంశాలతో ఎన్నికల బరిలో నిలిచిన వేమిరెడ్డి శ్రీనిజ నామినేషన్ కార్యక్రమం వెల్వడం గ్రామంలో ప్రత్యేకంగా నిలిచింది.వేమిరెడ్డి శ్రీనిజ సర్పంచ్ అభ్యర్థి వెల్వడం గ్రామం

యెంట్రుకోన గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు

చేసిన చుట్టుగుల్ల శాంతకుమారి సత్యనారాయణ

గాయత్రి న్యూస్



మండల పరిధి లోని యెంట్రుకోన గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా చుట్టుగుల్ల శాంతకుమారి సత్యనారాయణ సోమవారం నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారులకు సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, నాయకులు, అభిమానులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆమెకు తమ మద్దతు ప్రకటిస్తూ, ఘనంగా శుభాకాంక్షలు తెలియజేశారు.యెంట్రుకోన గ్రామ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన శాంతకుమారి సత్యనారాయణ కి గ్రామ ప్రజల ఆశీస్సులు, మద్దతు లభించాలని పలువురు ఆకాంక్షించారు.

మానవత్వం చాటిన వైద్య విద్యార్థిని అంబుల వైష్ణవి

గాయత్రి న్యూస్



అభాగ్య కుటుంబానికి ఆపన్నహస్తం అందించిన వైద్య విద్యార్థిని అంబుల వైష్ణవి మానవత్వాన్ని చాటుకున్నారు. ఏలూరు జిల్లా, ముదినేపల్లి మండలం, విశ్వనాద్రిపాలెం గ్రామానికి చెందిన అనగాని మోహన్ (36) కాలేయ సంబంధిత వ్యాధితో బాధపడుతూ విజయవాడలో చికిత్స పొందుతూ ఆదివారం సాయంత్రం కన్నుమూశాడు. మోహన్ మృతితో భార్య, ఇద్దరు చిన్నారులు దిక్కుతోచని స్థితిలో పడ్డారు. ఇప్పటికే పేదరికంతో ఇబ్బందులు పడుతున్న ఆ కుటుంబానికి అంత్యక్రియల ఖర్చులు కూడా భారంగా మారాయి. ఈ విషయం తెలుసుకున్న అమరావతి బ్రాండ్ అంబాసిడర్, వైద్య విద్యార్థిని అంబుల వైష్ణవి వెంటనే స్పందించారు. తన తండ్రి డాక్టర్ మనోజ్ ద్వారా సోమవారం రూ.5,000 ఆర్థిక సాయాన్ని అందజేశారు. కష్టకాలంలో నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన వైష్ణవి సేవాభావంపై పలువురు ప్రశంసలు కురిపించారు.

బి ఫారం ఉన్న ఎంపిపిలనే పరిగణనలోకి తీసుకోండి



గాయత్రి న్యూస్ ఏలూరు జిల్లా ఇంఛార్జి బి ప్రభాకర్

ఏలూరు జిల్లాలో మండల పరిషత్ అధ్యక్షుల పరోక్ష ఎన్నికలలో అభ్యర్థులకు బి-ఫారం లు జారీ చేసే అధికారిక ప్రతినిధి లేఖలు ఫారం-ఏ ను పలు రాజకీయ పార్టీల ప్రతినిధులు సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి కి అందజేశారు. సదరు లేఖలలో అధికారికంగా తెలియజేసిన వారు సిఫార్సు చేస్తూ జారీ చేసిన బి-ఫారం పత్రాల లేఖలను మాత్రమే పరిగణనలోనికి తీసుకోవాలని వారు జిల్లా కలెక్టర్ ను కోరారు.

చేజర్ల పరిషత్ ఎన్నికల్లో అభ్యర్థుల డిపాజిట్ సొమ్ము ఏమైంది

- 60 మంది అభ్యర్థులకు అందని రూ.1.80 లక్షలు.
- ఆర్ఓ తీరుపై అనుమానాలు.
- ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామంటున్న బాధితులు.

గాయత్రి న్యూస్

చేజర్ల మండలంలో ఇటీవల నిర్వహించిన పరిషత్ ఎన్నికలకు సంబంధించి అభ్యర్థులు చెల్లించిన నామినేషన్ డిపాజిట్ సొమ్ము తిరిగి అందకపోవడం వివాదానికి దారితీస్తోంది. ఎన్నికల ప్రక్రియ ముగిసినప్పటికీ తమ డిపాజిట్ డబ్బులు తిరిగి చెల్లించకపోవడంపై పలువురు అభ్యర్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.తమకు రావాల్సిన సొమ్మును వెంటనే తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు.మండలంలోని పది ఎంపీటీసీ స్థానాలకు వివిధ రాజకీయ పార్టీలకు చెందిన అభ్యర్థులు పెద్ద సంఖ్యలో నామినేషన్లు దాఖలు చేశారు. ఒక్కో అభ్యర్థి నామినేషన్ సందర్భంగా డిపాజిట్ కింద రూ.3 వేల చొప్పున చెల్లించినట్లు తెలుస్తోంది. మొత్తం సుమారు 70 మంది అభ్యర్థులు నామినేషన్లు వేయగా, పరిశీలన, ఉపసంహరణ తదితర ప్రక్రియల అనంతరం కేవలం 10 మంది అభ్యర్థులు మాత్రమే ఎన్నికల బరిలో నిలిచారు. మిగిలిన సుమారు 60 మంది అభ్యర్థుల నామినేషన్లు వివిధ కారణాలతో తిరస్కరణకు గురికావడం లేదా వారు ఉపసంహరించుకోవడంతో పోటీ నుంచి తప్పుకున్నారు.అయితే పోటీ నుంచి తప్పుకున్న అభ్యర్థులకు నిబంధనల ప్రకారం తిరిగి చెల్లించాల్సిన డిపాజిట్ సొమ్ము ఇప్పటివరకు అందలేదని బాధితులు వాపోతున్నారు.ఒక్కొక్కరికి రూ.3 వేల చొప్పున లెక్కిస్తే సుమారు 60 మంది అభ్యర్థులకు కలిపి రూ.1.80 లక్షల వరకు డిపాజిట్ సొమ్ము తిరిగి అందాల్సి ఉంది. ఆ డబ్బులు ఏమయ్యాయి ఎన్నికల సమయంలో అభ్యర్థుల నుంచి డిపాజిట్ రూపంలో వసూలు చేసిన సొమ్ము ఎన్నికల ప్రక్రియ ముగిసిన తర్వాత సంబంధిత నిబంధనల ప్రకారం తిరిగి చెల్లించాల్సి ఉంటుంది. అయితే చేజర్ల మండలంలో ఆర్ఓగా విధులు నిర్వహించిన అధికారి అభ్యర్థులకు డిపాజిట్ సొమ్ము తిరిగి చెల్లించలేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇంతకీ ఆ డబ్బులు ఎక్కడ ఉన్నాయి.తిరిగి చెల్లించకపోవడానికి కారణాలేమిటి సంబంధిత అధికారులు ఆ సొమ్ము విషయంలో ఎలాంటి చర్యలు తీసుకున్నారు అనే ప్రశ్నలు ఇప్పుడు అభ్యర్థుల నుంచి వ్యక్తమవుతున్నాయి.ఉన్నతాధికారులను ఆశ్రయిస్తాం డిపాజిట్ సొమ్ము తిరిగి రావాల్సిన అభ్యర్థులు ఈ వ్యవహారంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల ప్రక్రియ ముగిసి రోజులు గడుస్తున్నా తమకు రావాల్సిన డబ్బులు చెల్లించకపోవడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. తమ డిపాజిట్ సొమ్మును వెంటనే తిరిగి చెల్లించాలని, లేనిపక్షంలో జిల్లా ఎన్నికల అధికారులు, సంబంధిత ఉన్నతాధికారులను ఆశ్రయించి ఫిర్యాదు చేస్తామని హెచ్చరిస్తున్నారు.ప్రజాస్వామ్య ఎన్నికల ప్రక్రియలో అభ్యర్థుల నుంచి వసూలు చేసిన ప్రతి రూపాయికి అధికార యంత్రాంగం బాధ్యత వహించాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో చేజర్ల మండలంలో డిపాజిట్ సొమ్ము తిరిగి చెల్లింపులపై సంబంధిత అధికారులు స్పందించి వాస్తవాలను



వెల్లడించడంతో పాటు అర్హులైన అభ్యర్థులకు సొమ్ము తిరిగి అందేలా చర్యలు తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు.నా డిపాజిట్ తిరిగి ఇవ్వలేదు.. మడపల్లి ఎంపీటీసీ స్వతంత్ర అభ్యర్థి కుండా శివారెడ్డి.. చేజర్ల మండలం మడపల్లి ఎంపీటీసీ స్థానం నుండి నుండి స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన తనకు డిపాజిట్ తిరిగి ఇవ్వలేదని కుండా శివారెడ్డి తెలిపారు. అభ్యర్థుల నుంచి వసూలు చేసిన డిపాజిట్ సొమ్ము తిరిగి చెల్లింపుల వ్యవహారం ఇప్పుడు చేజర్ల మండలంలో చర్చనీయాంశంగా మారింది. ఈ అంశంపై జిల్లా ఎన్నికల ఉన్నతాధికారులు విచారణ జరిపి స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉంది.జడ్పీ సీఈఓ వివరణ..ఎంపీటీసీ గా నామినేషన్ దాఖలు చేసినటువంటి అభ్యర్థుల డిపాజిట్ నగదు వెంటనే అభ్యర్థులకు చెల్లించాలని జడ్పీ సీఈఓ ఎస్ మధుసూదన్ తెలిపారు.వారి నామినేషన్ విత్ డ్రా చేసుకున్నా.. స్క్రూటినీలో తొలగించినా ..అభ్యర్థుల నగదును వారికి తిరిగి ఇవ్వాలని పేర్కొన్నారు.ఈ విషయాన్ని ఆర్ వో బొడ్డు ప్రసాద్ బాబుకి నగదు చెల్లించాలని చెబుతానని వివరించారు.

పంచాయతీ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యంగా ముందుకు సాగాలి

- త్రిపురాంతకంలో ఎన్నికల సన్నాహక సమావేశం.
- పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేసిన
- దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి, ఎమ్మెల్యే తాటిపత్రి చంద్రశేఖర్.





గాయత్రి న్యూస్

త్రిపురాంతకం సోమవారం పంచాయతీ ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ సమష్టిగా కృషి చేయాలని దర్శి ఎమ్మెల్యే, ప్రకాశం జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి, యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపత్రి చంద్రశేఖర్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. త్రిపురాంతకంలో నిర్వహించిన పంచాయతీ ఎన్నికల సన్నాహక సమావేశంలో పాల్గొని పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఎన్నికల కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు.


ఈ సందర్భంగా బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి. మాట్లాడుతూ..

పంచాయతీ ఎన్నికలు గ్రామస్థాయిలో పార్టీ బలోపేతానికి ఎంతో కీలకమని పేర్కొన్నారు. గ్రామాల్లో ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకుంటూ, ప్రజలకు అందుబాటులో ఉండే నాయకులను అభ్యర్థులుగా నిలబెట్టేందుకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుందని, ఎన్నికల్లో అందరినీ కలుపుకొని ముందుకు సాగాలని తెలిపారు.గ్రామాల్లో పార్టీకి ఉన్న ప్రజాదరణను ఓట్ల రూపంలో మలుచుకునేందుకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రతి గ్రామపంచాయతీలో పార్టీ పరిస్థితిని అంచనా వేసి, స్థానిక నాయకులతో చర్చించి పటిష్టమైన ఎన్నికల వ్యూహాన్ని రూపొందించుకోవాలని తెలిపారు.గ్రామస్థాయిలో ప్రజల్లోకి వెళ్లాలని, ప్రభుత్వ విధానాలు, ప్రజా సమస్యలపై ప్రజలకు అవగాహన కల్పించాలని.ఎన్నికల సమయంలో కార్యకర్తలు. నాయకులు.అప్రమత్తంగా ఉంటూ,పార్టీ విజయానికి కృషి చేయాలని తెలిపారు.

మురస తుఫాన్

బాధితులకు ఆపన్న హస్తం:

- 35 కుటుంబాలకు ఆర్థిక సాయం, నిత్యావసరాల పంపిణీ



గాయత్రి న్యూస్

మున్సిపాలిటీ పరిధిలో ఇటీవల సంభవించిన 'మురస' తుఫాన్ కారణంగా నష్టపోయిన బాధితులకు భారీ సహాయ కార్యక్రమం చేపట్టారు. స్థానిక నాయకులు, అభివృద్ధి ప్రదాత పత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు ఎమ్మార్పో కార్యాలయం ద్వారా ఈ పంపిణీ జరిగింది. ఇందులో భాగంగా 32, 33వ వార్డులకు చెందిన జంగాల వర్గానికి చెందిన 35 కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి రూ. 3,000ల నగదుతో పాటు బియ్యం, కందిపప్పు, పామాయిల్, పంచదార, ఆలుగడ్డలు, ఉల్లిపాయలు తదితర నిత్యావసర సరుకులను అందజేశారు. మొత్తంగా సుమారు రూ. 1,00,000ల నగదు, రూ. 50,000ల విలువైన సరుకులను పంపిణీ చేశారు.ఈ సహాయక కార్యక్రమంలో ఆర్ ఐ రమీజా, 33వ వార్డు కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి, 32వ వార్డు కౌన్సిలర్ షేక్ బాజీ, వీఆర్వోలతో పాటు వార్డు పెద్దలు షేక్ మౌలా, బడే, తోట బ్రహ్మ స్వాములు, షేక్ కరీముల్లా, నందం చంద్ర, షేక్ కాలేషా, షేక్ ఫాతిమా, షేక్ బుజ్జి, షేక్ ఖాదర్ సా తదితరులు పాల్గొన్నారు.

కోరుకొల్లులో గ్రామంలో సీజనల్ వ్యాధుల నివారణకు ప్రత్యేక చర్యలు

గాయత్రి న్యూస్

ఇటీవల కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో ఏలూరు జిల్లా, కలిదిండి మండలం, కోరుకొల్లు గ్రామంలో సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయి. గ్రామంలో పలువురు మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ వంటి జ్వరాల బారిన పడుతుండటంతో వైద్య ఆరోగ్యశాఖ అప్రమత్తమైంది. ఈ నేపథ్యంలో కోరుకొల్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఇటీవల గ్రామంలో ఇంటింటి సీజనల్ ఫీవర్ సర్వే నిర్వహించారు.







పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ ధీరజ్ కుమార్ పర్యవేక్షణలో ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, హెల్త్ సూపర్వైజర్లు, ఇతర వైద్య సిబ్బంది గ్రామంలోని అన్ని ప్రాంతాల్లో పారిశుద్ధ్య చర్యలు చేపడుతున్నారు. ఇందులో భాగంగా వీధులు, మురుగునీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో బ్లీచింగ్ చల్లడంతో పాటు దోమల నివారణకు స్ప్రేయింగ్ చేస్తున్నారు. ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య సిబ్బంది సూచిస్తున్నారు.

పిల్లల ప్రత్యేక ప్రజావాణి నిర్వహించి జిల్లా కలెక్టర్

- ప్రజావాణిలో పిల్లల నుండి వినతులు స్వీకరించారు.

మహదేవపూర్, నవంబర్ 16 (గాయత్రి న్యూస్)



పిల్లల హక్కులను పరిరక్షించడం, వారిజీవన విధానానికి సురక్షితమైన వాతావరణాన్ని కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. పిల్లల హక్కుల పరిరక్షణతో పాటు వారి సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఐడిఓసి కార్యాలయంలో బాలల హక్కుల వారోత్సవాల్లో భాగంగా పిల్లల ప్రత్యేక ప్రజావాణి నిర్వహించి పిల్లల నుండి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పిల్లల ప్రజావాణిలో 5 దరఖాస్తులు అందినట్లు వెల్లడించారు.పిల్లలు తమ సమస్యలను ఎలాంటి భయం లేకుండా స్వేచ్ఛగా అధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. పిల్లల సమస్యలకు పరిష్కారం పొందేలా ప్రజావాణి ప్రాంగణంలో ప్రత్యేక డెస్క్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో యూనిసెఫ్ సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. విద్య, వైద్యం, పోషకాహారం, పిల్లల రక్షణ, మౌలిక సదుపాయాలు, సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలకు సంబంధించిన సమస్యలను పిల్లలు ప్రత్యేక డెస్క్ ద్వారా నేరుగా అధికారులకు తెలియజేయవచ్చన్నారు. బాల కార్మిక వ్యవస్థ రూపుమాపడం, బాల్యవివాహాలు, బాలలపై వేధింపులు, దోపిడీ వంటి సమస్యలపై ఫిర్యాదులు అందచేయాలని తెలిపారు. దరఖాస్తులు ఆధారంగా సంబంధిత శాఖల అధికారులు తక్షణ చర్యలు తీసుకుంటారని ఆయన స్పష్టం చేశారు. పిల్లల సమస్యల పరిష్కారానికి అధికారులు అత్యంత ప్రాధాన్యతనిస్తూ ప్రత్యేక శ్రద్ధ చూపాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, డీఆర్వో వసంత కుమారి, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి మల్లీశ్వరి, ఆర్డీఓ హరి కృష్ణ, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

భారీగా నామినేషన్ కు తరలిన టిడిపి నాయకులు

- టిడిపిలో చేరిన కొంతమంది యువకులు

గాయత్రి న్యూస్ ఏలూరు జిల్లా ఇంచార్జి బి ప్రభాకర్





ఏలూరు జిల్లా కుక్కునూరు మేజర్ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో టిడిపి కుక్కునూరు మండల అధ్యక్షులు నాగేశ్వరరావు, జనసేన మండల అధ్యక్షులు ఎం.యుగంధర్ ఆధ్వర్యంలో సర్పంచ్, వార్డు సభ్యుల నామినేషన్ కు భారీగా నాయకులు,కార్యకర్తలు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ములిశెట్టి నాగు సర్పంచ్ నామినేషన్ వేయగా, బిజెపి ధార్మిక ర్మిక శాఖ జిల్లా కోకన్వీనర్ వాడపల్లి లక్ష్మీణాచార్యులు, కేసుబాక ముత్యాలు, సోడే లక్ష్మయ్య, కుక్కునూరు ప్రభావతి, కొత్ర లక్ష్మి, పైద రాజులు వార్డులకు నామినేషన్ దాఖలు చేశారు

టిడిపి లోకి యువకులు చేరిక :

ఉపాధిహామీ పథకం మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ శ్రావణ్ ఆధ్వర్యంలో కొంతమంది యువకులు సోమవారం టిడిపిలో చేరారు.టిడిపి మండల అధ్యక్షులు ములిశెట్టి నాగు, సొసైటీ మాజీ అధ్యక్షులు కోటగిరి సత్యనారాయణ,మాజీ ఎంపీపీ మాచర్ల గంగరాజు,మాజీ ఉప సర్పంచ్,ప్రస్తుత ఎంపీటీసీ పిచ్చుక రాజు,సీనియర్ నాయకులు కుచ్చర్లపాటి రమణరాజు,యూత్ నాయకులు వేల్పుల ప్రసాద్ వారికి పచ్చ కండువాలను కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

కోటి సోమవారం సందర్భంగా సర్వ పుష్పాలంకరణలో మార్కండేశ్వర స్వామి

మార్కాపురం, నవంబర్ 16 (గాయత్రి న్యూస్ ప్రతినిధి రామడుగు శివకుమార్):



కోటి సోమవారం పర్వదినాన్ని పురస్కరించుకుని మార్కాపురం పట్టణంలోని శ్రీ మార్కండేశ్వర స్వామి ఆలయంలో స్వామివారిని సర్వ పుష్పాలతో అత్యంత సుందరంగా అలంకరించారు. వివిధ రకాల పుష్పాలతో అలంకరించిన మార్కండేశ్వర స్వామివారు భక్తులకు విశేష దర్శనమిస్తున్నారు. స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు ఆలయానికి తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.

విజయవాడ కనకదుర్గమ్మను దర్శించుకున్న డాక్టర్ కందుల నాగరాజు దంపతులు

గాయత్రి న్యూస్







విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న శ్రీశ్రీశ్రీ కనకదుర్గమ్మ అమ్మవారిని శ్రీశ్రీశ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం చైర్మన్, ఏపీ ఆర్యవైశ్య మహాసభ పొలిటికల్ అవేర్‌నెస్ కమిటీ (పీఏసీ) చైర్మన్, మాజీ కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు, 43వ వార్డు కార్పొరేటర్ కందుల నళినీదేవి దంపతులు కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ప్రార్థించారు.

ఎల్.బి.ఆర్.సి.ఈ లో 'ఏఐ-డ్రైవన్ సైబర్‌సెక్యూరిటీ అండ్ క్వాంటం

- కంప్యూటింగ్" పై అధ్యాపక అభివృద్ధి శిక్షణా కార్యక్రమం

గాయత్రి న్యూస్

లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల లో జే.ఎన్.టీ.యు.కే కాకినాడ మరియు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగం (సీయస్ ఐటీ) వారి సంయుక్త ఆధ్వర్యంలో "ఎమర్జింగ్ ఫ్రాంటియర్స్ ఇన్ ఏఐ-డ్రైవన్ సైబర్‌సెక్యూరిటీ అండ్ క్వాంటం కంప్యూటింగ్" అనే అంశంపై ఐదు రోజుల అధ్యాపక అభివృద్ధి శిక్షణా కార్యక్రమం (ఎఫ్ ఎఫ్ డి పి)ను ఈ రోజు (ది:16-11-2026) ప్రారంభించారు. ఈ హైబ్రిడ్-మోడ్ (ఆన్లైన్ మరియు ఆఫ్ లైన్) కార్యక్రమానికి, కేంద్ర ప్రభుత్వ ఎలక్ట్రానిక్స్ మరియు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ (మేటీ) - ఐ ఎస్ ఈ ఏ ఫేజ్-××× ప్రాజెక్ట్ కింద ఆర్థిక సహాయం అందిస్తోంది. ఈ కార్యక్రమానికి సిలికాన్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకులు మరియు డైరెక్టర్ డా. అష్రాఫ్ అలీ షైక్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఆధునిక సైబర్ ముప్పులు మరియు క్వాంటం కంప్యూటింగ్ రంగాల మధ్య పెరుగుతున్న అనుసంధానాన్ని వివరిస్తూ, అధ్యాపకులు నిరంతరం సాంకేతికతను అప్‌గ్రేడ్ చేసుకోవాల్సిన అవశ్యకతను నొక్కిచెప్పారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల అకడమిక్ డీన్ డా. ఎం. శ్రీనివాసరావు మాట్లాడుతూ సాంకేతిక రంగంలో నూతన నైపుణ్యాలను అధ్యాపకులకు అందించేందుకు కళాశాల నిరంతరం కృషి చేస్తోందన్నారు. డా. ఎస్. పిచ్చిరెడ్డి డీన్ ,ఆర్‌డడి క్వాంటం రెసిడెన్స్ మరియు డిజిటల్ ఫోరెన్సిక్స్ రంగాల్లో పెరుగుతున్న పరిశోధన అవకాశాలను ప్రస్తావించారు. సీయస్ ఐటీ విభాగాధిపతి మరియు ఎఫ్డి పి కన్వీనర్ డా. డి. రత్న కిషోర్ అతిథులకు స్వాగతం పలికి, ఐదు రోజుల పాటు నిర్వహించే ఈ శిక్షణ కార్యక్రమ ప్రణాళికను వివరించారు. ఈ వారం రోజుల పాటు జరిగే సెషన్లలో క్వాంటం సర్క్యూట్లు, అడ్వర్సేరియల్ సెక్యూరిటీ, హెల్త్‌కేర్‌లో జనరేటివ్ ఏఐ, ఏజెంటిక్ ఏఐ సెక్యూరిటీ ఆర్కిటెక్చర్లు, థ్రెట్ జీపీటీ వంటి ముప్పులు మరియు డీప్‌ఫేక్ ఫోరెన్సిక్స్ అంశాలపై నిపుణులు



ప్రసంగించనున్నారు.ఈ ఎఫ్ డి పి కి ఎక్కువగా ఆంధ్రప్రదేశ్,తెలంగాణ,తమిళనాడు,మహారాష్ట్ర, కర్ణాటక , ఒడిశా, ఛత్తీస్‌గఢ్ ఇంజనీరింగ్ కాలేజీల రీసెర్చ్ స్కాలర్స్ , అసిస్టెంట్ ఆసోసియేట్ ప్రొఫెసర్లు దాదాపు 415 మంది ఆన్లైన్ మరియు ఆఫ్ లైన్ లో హాజరయ్యారు . ఈ కార్యక్రమానికి కోఆర్డినేటర్లు డా. బి. భాను ప్రతాప్ రెడ్డి, డా. సిహెచ్. మలతి సిహెచ్. సాంబశివరావు మరియు ఎం. విజయ్ కుమార్ కో ఆర్డినేటర్లు గా వ్యవహరించారు .

10

పొగాకు కొనుగోళ్లపై సముచిత చర్యలు చేపట్టాలి జిల్లా కలెక్టర్ పి. రాజబాబు.

- ప్రైవేటు కంపెనీలతో చర్చించి రైతులకు తగిన సూచనలు అందించాలి..
- తుపాను ప్రభావంతో భారీ వర్షాల నేపథ్యంలో ముందస్తు చర్యలు చేపట్టాలి

గాయత్రి న్యూస్



సోమవారం ప్రకాశం జిల్లాలో పొగాకు కొనుగోళ్లకు సంబంధించి ప్రైవేటు కంపెనీల ప్రతినిధులతో వివరంగా చర్చించి సముచిత చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి. రాజబాబు సంబంధిత అధికారులను ఆదేశించారు.కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో వ్యవసాయ శాఖ అనుబంధ శాఖల అధికారులు, టొబాకో బోర్డు ప్రతినిధులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో పొగాకు పంట సాగును పరిమితికి మించి చేపట్టకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. తగిన అనుమతులు లేకుండా పొగాకు సాగు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. నిబంధనలకు అనుగుణంగా ఉన్న పొగాకుకు ప్రభుత్వం నిర్దేశించిన ధరలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు.పొగాకు కొనుగోలు కేంద్రాల వద్ద వ్యవసాయ శాఖ ప్రత్యేక అధికారులను నియమించినట్లు తెలిపారు. కొనుగోళ్లకు సంబంధించి రైతులు ఆయా అధికారులను సంప్రదించి వారి సూచనలు, సలహాలు తీసుకోవాలని సూచించారు. మండలాల వారీగా సర్వే నిర్వహించి పొగాకు సాగు చేస్తున్న రైతుల వివరాలను గుర్తించాలని అధికారులను ఆదేశించారు.

భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా



ఉండాలి

తుపాను ప్రభావంతో జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రాణ, ఆస్తి, పంట నష్టాలను నివారించేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. వ్యవసాయ, ఉద్యానవన, మత్స్య, విద్యుత్ తదితర శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పరిస్థితులను ఎప్పటికప్పుడు పరిశీలించాలన్నారు.మత్స్యకారులను అప్రమత్తం చేసి సముద్రంలో చేపల వేటకు వెళ్లకుండా చూడాలని తెలిపారు.

ఘనంగా జనసేన ఇన్‌చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ జన్మదిన వేడుకలు

- కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి వాసంశెట్టి సుభాష్, కూటమి అగ్రనేతలు

గాయత్రి న్యూస్



రామచంద్రపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, కూటమి సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, రామచంద్రపురం మున్సిపల్ చైర్మన్ మేడిశెట్టి శేషారావు, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్ తదితర కూటమి నాయకులు చంద్రశేఖర్‌కు పుష్పగుచ్ఛాలు అందించి, కేక్ కట్ చేసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ.. పోలిశెట్టి చంద్రశేఖర్ విలువలకు, నిబద్ధతకు అత్యంత ప్రాధాన్యతనిచ్చే నాయకుడని ప్రశంసించారు. కూటమి ఐక్యత, ప్రజా సంక్షేమం, పార్టీ బలోపేతం కోసం నిరంతరం కృషి చేస్తున్నారని కొనియాడారు. గత సార్వత్రిక ఎన్నికలతో పాటు ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ తనదైన కీలక పాత్ర పోషిస్తూ కూటమి అభ్యర్థుల విజయానికి విశేషంగా కృషి చేశారని గుర్తు చేశారు. భవిష్యత్తులో కూడా ప్రజలకు మరింత చేరువగా ఉంటూ, ప్రజాసేవలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.కూటమి సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ.. కూటమి పార్టీల మధ్య ఉన్న ఐక్యత, స్నేహభావం, పరస్పర సహకారం ఇలాగే చిరకాలం కొనసాగాలని ఆకాంక్షించారు. మంచి మనసు, కలుపుగోలుతనం కలిగిన పోలిశెట్టి చంద్రశేఖర్ తనదైన శైలిలో రాజకీయాల్లో ముందుకు సాగుతూ, అందరినీ కలుపుకొని పోయే వ్యక్తిగా కూటమి కుటుంబంలో ఒక సభ్యుడిగా కలిసిపోయారని ఆనందం వ్యక్తం చేశారు. ఆయనకు భగవంతుడు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, మరిన్ని విజయాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు. ఈ జన్మదిన వేడుకలు కూటమి నాయకులు, కార్యకర్తల మధ్య స్నేహపూర్వక వాతావరణంలో ఉత్సాహంగా సాగాయి. పట్టణ టిడిపి అధ్యక్షులు ఉండవెల్లి శివ, ఏఎంసి డైరెక్టర్ నారపురెడ్డి బలరాం, క్లస్టర్ 2 ఇన్చార్జి కంచుమర్తి బాబూ రావు,పలువురు కౌన్సిలర్లు, నాయకులు, జనసేన శ్రేణులు చంద్రశేఖర్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు.

వై ఎస్ ఆర్ సి పి నుంచి టి డి పి లోకి చేరిన ఏడుగురు కార్యకర్తలు

గాయత్రి న్యూస్



మండల పరిధి లోని గెద్దనాపల్లి శివారు బక్కివారిపేటకు చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు ఏడుగురు ముమ్మిడివరం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు.పార్టీలో చేరిన వారిలో గోడి రమేష్, కాగిత లోవరాజు, బల్లా శ్రీను, బల్లా రాజు, మాదే శ్రీనివాసరావు, బల్లా రాజు, బల్లా గణపతి ఉన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుత్తుల సాయి , కాట్రేనికోన మండల నాయకులు దాట్ల పవన్ , గెద్దనాపల్లి ఎంపీటీసీ దంతులూరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

లింగంపర్తి అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా బాలల హక్కుల వారోత్సవాలు

- సీడీపీఓ పద్మావతి సూచనలతో అవగాహన కార్యక్రమం
- బాలల హక్కులు, రక్షణ చట్టాలు, జాతీయ దత్తతపై తల్లిదండ్రులకు అవగాహన

గాయత్రి న్యూస్



ఏలేశ్వరం మండలం లింగంపర్తి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో అంతర్జాతీయ బాలల హక్కుల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. సీడీపీఓ పద్మావతి సూచనల మేరకు సూపర్వైజర్ సూర్యకుమారి ఆధ్వర్యంలో "నా రోజు– నా హక్కులు –నా భవిష్యత్తు" అనే నినాదంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా బాలల హక్కులు, వారి రక్షణకు సంబంధించిన చట్టాలు, జాతీయ దత్తతపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. బాల కార్మిక వ్యవస్థ, బాల్యవివాహాలు, బాలల అక్రమ రవాణా, శారీరక, మానసిక వేధింపుల నుంచి చిన్నారులను రక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వివరించారు. బాలలపై ఎలాంటి వేధింపులు, అన్యాయాలు జరిగినా వెంటనే 1098 చైల్డ్ హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేసి సహాయం పొందాలని సూచించారు. బాలల హక్కులు, భద్రతతో పాటు వారి ఉజ్వల భవిష్యత్తుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు నాగలక్ష్మి, నూకరత్నం, చిన్న నూకరత్నం, హెల్పర్లు, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

GAYATHRI NEWS Publisher, Editor and Owned by Maddineni Nageswara Rao, SUJATHA NAGAR, BHADRADRI KOTHAGUDEM, TELANGANA - 507120 PRGI Reg No - TGTEL/26/A3993 ..
Cell No - 7386045673 ..... Printed ESHAGNA SERVICE INDIA PRIVATE LIMITED
SVN Colony, Guntur, Andhra Pradesh - 522006 ..Cell No - 7386045673.